## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اللّٰھُمَّ اَیِّدْاِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ


بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 4

సంచిక 44

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**31 అక్టోబర్ 2019, 02 రబీఉల్ అవ్వల్ 1441, హి.ఖ, 31 ఇఖా 1398, హి.శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَمَا مُحَمَّدٌ اِلَّا رَسُوْلٌ ۚ قَدْ خَلَتْ مِنْ قَبْلِہِ الرُّسُلُ ؕ اَفَا۟ئِنْ مَّاتَ اَوْ قُتِلَ انْقَلَبْتُمْ عَلٰۤی اَعْقَابِکُمْ

" ముహమ్మద్ కేవలం ఒక ప్రవక్త, నిశ్చయముగా ప్రవక్తలందరు అతని కంటే పూర్వమే మరణించిరి. అతడు మరణించినను లేక నిహతుడైనను మీరు మీ కాలికి బుద్ది చెప్పి వెనకకు మరలుదురా?" (ఆలే ఇమ్రాన్: 145)

చంద్రుడు ముక్కలు కావడం ఈ అద్భుతాలలో ఒకటి. ఇది విజ్ఞానముతో కూడిన అద్భుతం. మరొకటి వస్తవాలు, సత్యాలతో కూడినవి. మూడవది సుగుణాలతో కూడిన అద్భుతాలు. ఈ సుగుణాలతో కూడిన అద్భుతాలు చాలా ప్రభావంను చూపుతాయి. తత్వవేత్తలు వాస్తవాలు, సత్యాలతో సంతృప్తి చెందరు. కాని ఈ సుగుణాలతో కూడిన అద్భుతాలు వారిపై చెరగని ముద్రను ప్రభావంను చూపుతాయి.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

చూడండి! వర్షాభావ పరిస్థితుల వలన ఇస్తస్కా నమాజ్‌ను సల్పుతుంటారు. ఈ రోజులలో అమెరికా మొ॥లగు దేశాల వారు కృతిమంగా వర్షం కురిపించుటకు ప్రయత్నిస్తున్నారు. కావున ఒకవేళ రేపటి నుండి వర్షంను కురిపించడంలో సఫలీకృతు లైనచో ఒక నిబంధనను కనుమరుగు అయిపోతుంది. మొత్తానికి నేను మీకు ఇలా ఎన్ని విధాలుగా నచ్చజెప్పవలసి ఉంటుంది. నలువైపుల నుండి ఇస్లాంపై దాడులు జరుగుచున్నవి. ఇస్లాంకు తలవంపులు తెచ్చుటకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. ఇందుకై వారు అహర్నిషలు కృషి చేయుచున్నారు. కాని వారి ప్రయత్నాలు, ఎత్తుగడలు ఏమి సాధించును?. స్వయముగా అల్లాహ్‌యే ఇస్లాం ధర్మమును అట్టి దాడుల నుండి కాపాడుటకు సిద్ధముగా ఉన్నాడు. నేటి కాలంలో ఇస్లాం ధర్మమునకు సహాయం చేయకుండా ఉండలేడు. అలా అతడు ఇస్లాంను రక్షించెను. అంతేగాకా తమ సత్య ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసిన వాగ్దానాలను కూడ సత్యం చేసి చూపెను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రధమైన భవిష్యవాణుల వాస్తవికతను బహిర్గతం చేసెను. నేటి శతాబ్ధములో ఒక వ్యక్తిని అవతరింపజేసెను. మీ మధ్యలో ప్రసంగిస్తున్న వ్యక్తియే అతడని నేను మీకు పదే పదే తెల్పుచున్నాను. అతడు సత్యవంతమైన ఆత్మలను ఇస్లాంకు అందించును. అతడే కనుమరుగైన నిదర్శనాలను ఆకాశం నుండి తీసుకవచ్చి, ప్రజలకు అందించును. అతడు అపోహలను, బలహీనతలను దూరం చేయుటకు ప్రయత్నిస్తున్నాడు.

కపటం:

కపటం ఒక జబ్బు, ఒక ఆపద లాంటింది. అది మానవుడిని అంధుడిని చేసి వినాశక పూరితమైన అంధాకారపు భావిలో పడవేయును. ఈ కపటమే ఒక మృత మానవుడిని ఆరాధించునట్లు ప్రోత్సహించినది. ఈ కపటమే దేవుని ఉత్తమ గుణగణాలను, కరుణను, ఉధార స్వభావంలను ప్రజలలో కనుమరుగు చేసి నవూజు బిల్లాహ్ వారిని నిష్ప్రయోజకులుగా, పనికి మాలిన వారిగా చేయును. ఈ కపటం వలనే నరకంలో అధిక భాగం, ఇంకా చెప్పదలచినచో నరకమంతయు నిండిపోవును. ఎవరైతే అల్లాహ్ తాలా యొక్క అవతార పురుషుల పట్ల కపటంను ప్రదర్శించెదరో వారు దేవుని అనుగ్రహాలను, శుభములను చిన్నచూపుతో చూసెదరు. అల్లాహ్ తాలాయే స్వయముగా తన స్వహస్తాలతో ప్రారంభించినటు వంటి ఈ పరంపరను ఒకవేళ ఎవరైన వ్యతిరేకించినచో ఒక ఆత్మ వినాశనపు ద్వారపు గొలుసును కొట్టుతుందని మాకు చాలా బాధ కల్గుతుంది. ఈ పరంపర ఎంత ప్రకాశవంతమైనదనగా ఏ వ్యక్తైన స్వచ్ఛమైన మనస్సుతో కేవలం రెండు గంటల పాటు మా బోధనలను విన్నచో వారిపై వాస్తవం బహిర్గత మవుతుంది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణాల అద్భుతాలు:-

ఇప్పుడు నేను మరి కొన్ని విషయాలను తెల్పి నా ఉపన్యాసమును ముగించెదను. కొంత సమయం నేను అద్భుతాలను గూర్చి ప్రస్తావించెదను. చంద్రుడు ముక్కలు కావడం ఈ అద్భుతాలలో ఒకటి. ఇది విజ్ఞానముతో కూడిన అద్భుతం. మరొకటి వస్తవాలు, సత్యాలతో కూడినవి. మూడవది సుగుణాలతో కూడిన అద్భుతాలు. ఈ సుగుణాలతో కూడిన అద్భుతాలు చాలా ప్రభావంను చూపుతాయి. తత్వవేత్తలు వాస్తవాలు, సత్యాలతో సంతృప్తి చెందరు. కాని ఈ సుగుణాలతో కూడిన అద్భుతాలు వారిపై చెరగని ముద్రను ప్రభావంను చూపుతాయి.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 83, ప్రచురణ ఖాదియాన్ 2018)

**వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్‌ను గూర్చిన ముఖ్య ప్రకటణ:-**

డిసంబర్‌లో నిర్వహించబడుచున్న వార్షిక బహిరంగ సభ ఖాదియాన్‌ను గూర్చి బదర్ వార పత్రికలో 125వ వార్షిక బహిరంగ సభ అని ప్రకటిస్తూ రావడం జరిగింది. ఈ చారిత్రాత్మకమైన సభతో పాటు సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించుటకు అనుమతినిచ్చిరి. ఈ కార్యక్రమాలను గూర్చి ముందుగానే సంబంధిత జమాఅత్‌లకు సర్కులర్ ద్వారా సమాచారంను కూడ అందించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భాగముగానే "తారీఖే అహ్మదియ్యత్ ఖాదియాన్" శాఖ వారు కొన్ని పరిశోధనలు, పరిశీలనలు జరిపిన పిదప సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి సన్నిదిలో 2019లో నిర్వహించబడే వార్షిక బహిరంగ సభ 125వ సభ కాదు, 126వ సభ అవుతుందని విన్నవించుకోగా,

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇందుకు అనుమతినవ్వడం జరిగింది. పైగా నిర్ధేశించబడిన కార్యక్రమాలను కూడ కొనసాగించ వచ్చునని అనుమతినిచ్చిరి. కావున పాఠకులు ఈ విషయాన్ని గ్రహించగలరు.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

(గత సంచిక తరువాయి భాగం)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల హజ్రత్ మౌల్వి అబ్దుల్ కరీం గారికి ఎంతటి అభిమానం గలదో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) దానిని వివరిస్తు ఇలా తెల్పిరి. మౌల్వి అబ్దుల్ కరీం గారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిపట్ల ఎంత స్వఛ్ఛమైన అభిమానం వుండేదనగా దానిని అర్థం చేసుకోదలచినచో కేవలం ఆకాలంలో వారి ఇరువురిని చూసినవారే అర్థం చేసుకోగలరు. ఇతరులు ఏ మాత్రం అంచనా కూడ వేయలేరు. నా 15.16 వ సంవత్సరములో వయస్సులో మౌల్విగారు పరమపదించిరి. అయినను నేను 12 సం॥ వయస్సు నుండే వారి అభిమానాన్ని గుర్తించాను. అనగా నేను బాల్యంలో నుంటిని. ఆ వయస్సులో కూడ మౌల్విగారి రెండు విధానాలు నాపై చాలా ప్రభావాన్ని చూపినాయి. వాటిని నేను ఏనాడు మరచిపోలేను. అందులో ఒకటి వారి మంచినీళ్లు త్రాచే విధానం, రెండవది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పట్ల వారి అభిమానం. మౌల్విసాభ్ చల్లటి నీటినే అధికంగా ఇష్టపడేవారు. మరయు చాలా ఇష్టంగా త్రాగేవారు. త్రాగుతున్న సమయంలో గట్, గట్ అనేశబ్ధాలు వచ్చేవి. అలా అల్లాహ్తాలా వారికొరకు స్వర్గపు బహుమానాలన్నియు ఒకే చోట ఏకం చేసి పంపినాడనిసించును. (సేకరణ ఖత్బాతే మహమూద్ సంపుటి 14, పుట 121-122) కొన్ని బుక్కల నీళు త్రాగగానే అల్‌హంద్‌లిల్లా అనేవారు

(సేకరణ ఖత్బాతేమహమూద్ సంపుటి 24, పుట 158)

హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) తన ప్రసంగమును కొనసాగించుచు మరల ఇలా తెల్పిరి. ఆ కాలంలో ఈ మస్జిద్ అక్సా యొక్క భావినీరు చాలా ప్రాముఖ్యతను సంతరించుకొన్నని. నేడు ఈ నీటిని గూర్చి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు కారణమేమిటో తెలియడం లేదు. మౌల్విగారి ఆనవాయితి ఎలా ఉండెననగా సొదరులారా! ఎవరైన నీళ్లను త్రాగించి పుణ్యం కట్టుకోండి అని అనేవారు. ఎప్పుడైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు సమావేశంలో ఉన్నచో నిశబ్దంగా ఉండేవారు, లేనిచో, మెట్లవద్ద ఎదురుచూచుతు నిళ్ళు తెచ్చేవారినుండి చెంబు తీసుకొని మూతికి తగలించి త్రాగేవారు. రెండవ ప్రత్యేకత ఏమిటనగా మౌల్విగారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిదిలో కూర్చున్నచో తన కళ్లతో హుజూర్ గారి శరీరంనుండి ఏదో వస్తువు తీసుకొని భుజించినట్లు తలపించేది. ఆ సమయంలో మౌల్వి గారి ముఖంపై తేజోవంతమైన, సుందరమైన ఒక తోట ఆహర్లాదమాడుచున్నట్లు తలపించేది. అంతేగాకా వారి ముఖపు అణువణువూ నూతన ఆనందపు అలలతో తూలనాడేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ గారి సంభాషణలను ముసి ముసి నవ్వులతో ఆలకించే వారి విధానం, మరియు మెలికలు తిరుగుచు ప్రశంచించు విధానం, ఎవరి కనులకైన మిరిమిట్లు గొలిపేవి. అట్టి విధానాలలో కొద్ది భాగమునైన నేను మరెవరిలోనైన చూచినచో అవి కేవలం క్రీ.శే॥ హాఫీజ్ రోషన్ అలిగారిలో చూడడం జరిగినది. మొత్తమునకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పట్ల మౌల్వి అబ్దుల్ కరీం గారికి చాలా అసాధారణమైన అభిమానం ఉండేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి కూడ హజ్రత్ మౌల్వి గారిపట్ల అదే విధమైన అప్యాయత ఉండేది. హజ్రత్ మసీవ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనవాయితి ఏమిటనగా ప్రతి రోజు మఘ్‌రిబ్ నమాజ్ తదుపరి కూర్చోని చర్చాగోష్ఠి నిర్వహించేవారు. కాని మౌల్విసాభ్ గారి మరణం తదుపరి ఆ ఆనవాయితిని వీడడం జరిగినది. - హుజూర్! మీరు ఈ మధ్యకాలంలో చర్చాగోష్ఠి నిర్వహించడం లేదని ఎవరో ఒకరు అడుగగా మౌల్వి అబ్దుల్ కరీం గారి స్థానంను ఖాళిగా చూస్తుంటే భాద కల్గుతుందని సమాధానం ఇచ్చిరి. వాస్తవానికి అల్లాహ్: తాలా సజీవుడు మరియు మరల జీవితాన్ని ప్రసాదిస్తాడనే విశ్వాన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను మించి మరెవరికి తెలుసును. కావున ఇది ఒకవైపు ప్రేమ కాదు.

(సేకరణ: ఖుత్సాతే మహమూద్ సంపుట 14 పుట 122)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి వారి అనుచరుల పట్ల చాలా ప్రేమాభిమానంలు ఉండేవి. అందుకుసంబంధించిన ఒక సంఘటణ హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) ఇలా తెల్పిరి: నాకు గుర్తున్న విషయమేమనగా ఖాదియాన్‌లో ఒకసారి ఒక వ్యక్తి హజ్రత్ మౌల్వి అబ్దుల్ కరీంగారిని దుర్భాషలాడగా. జనులు అతనిని కొట్టడం ప్రారంభించెను ఆ వ్యక్తి మొండివాడు. జనులు అతనిని కొట్టుచున్న కూడ నేను ఇలానే అంటుంటాను అని అనేడి వాడు. జనులు ఇంకా కొట్టెవారు, ఈ తగువులాట పెరిగి పెద్దదైనది. (హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ గారు వివరిస్తూ) ఆ సమయంలో మేము బాలలము, మా కొరకు అది ఒక తమాషాగా మారినది. అతను తన్నులు తింటూనే నేను ఇలాగే అంటాను అని అనేడివాడు. జనులు ఆ వ్యక్తిని కొట్టేవారు. అలా కొట్టి, కొట్టి వారే అలసిపోయెవారు ఆ రోజులలో ఒక అహ్మదీయేతర ఉస్తాద్ హజ్రత్ హకీం నూరోద్దీన్ ప్రధమ ఖలీపా గారి వద్దకు (ఆ సమయంలో వారు ఖలీపాగా లేకుండిరి) వైద్యం కొరకు వచ్చెను, ఎప్పుడైతే అతను ఆ అరుపులను వినేనో అతడు కూడ ఇలా చేస్తే పుణ్యం వస్తుందనే నేసంతో నేనెందుకు ఆ పుణ్యంను వదులుకోవాలి. నేను కూడ భాగాస్వామిని అవుతానని అతను కూడ ఆ తగువులాట వద్దకు చేరుకొని వాస్తవం తెలియకున్నను ఆ ఉస్తాద్ ఆ వ్యక్తిని ఎత్తుకొని వెదురు కఱ్ర తిప్పినట్లు తిప్పినేలకు కొట్టెను. అయిన కూడ ఆ మొండి ఘట్టం క్రింద పడి కూడ నేను అలానే అంటాను అని అనేవాడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఈ ఘటణ గూర్చి తెలియగానే వారు చాలా అయిష్టతను ప్రదర్శించి ఇదేనా మన సంసృతి? అని ప్రశ్నించిరి. చూడండి జనులు రోజు నన్ను తిడుతుంటారు, వారు తిట్టినంత మత్రమున నాకు ఏమి నష్టం వాటిల్లినది? ఒకవేళ ఆ వ్యక్తి కొన్ని దుర్భాష పదాలు మౌల్విగారిని వాడడంవలన ఏ నష్టం వాటిల్లినది? (హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ.) తన ప్రసంగాన్ని కొనసాగించుచు) ఇతరులు వేరు స్వయాన మా తాతాగారు మీర్ నాసిర్ నవాబ్ గారు ఎప్పుడైతే ఆ కోలహలాన్ని చూసిరో వెంటనే అచటకు చేరుకొని మీరందరు ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నారాన్నిరు? ఎందుకు అతనిని కొట్టుచున్నారని హితబోధ చేస్తుండగా ఇంక హితబోధ పూర్తి కాక ముందే ఆ వ్యక్తి మళ్లి హజ్రత్ అబ్దుల్ కరీంగారిని గూర్చి ఆదుర్భాష పధాలు వాడగా మీర్ నాసిర్ నవాబ్ గారు స్వయంగా అతనికి రెండు మూడు చెప్పదెబ్బలు కొట్టిరి. (హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ.) మరల ఇలా తెల్పసాగిరి) కొన్ని సందర్భాలలో కొందరు ఇలాంటి పనులు చేస్తూంటారు అవి చెడుని అయిన సరే వాస్తవానికి సమయం కొసమే ఎదురుచూపు, ఆ సమయం వచ్చిరాగానే ప్రజలందరు అతనివైపు ఆకర్షితులవుతారు,

(సేకరణ:అల్ ఫజల్ 5 జూన్ 1948 పుట 6, సంచిక 127, సంపుట 2)

అయిన కూడ మనకు మన ఆలోచనలను అదుపు చేసుకొనే అలవాటు ఉండవలెను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక అనుచరుడు హజ్రత్ మున్షి అరోడే ఖాన్ గారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పట్ల చాలా అభిమానం ఉండేది. మున్షి గారు కపూర్తల నీవాసులు, కపూర్తల జమాఅత్ యొక్క విశ్వసనీయతను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు అనేక సందర్భాలలో పొగడ్తుండే వారు. అంతేగాక కపూర్తల జమాఅత్ సభ్యుల నామముపై ఒక లేఖ కూడ వ్రాసిరి. ఆ లేఖ నేటికి వారు భద్రపర్చుకొనిరి. వారు చూపించిన విశ్వసనీయతకు వీరు స్వర్గంలో నా వెంట ఉంటారు అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పొగడడం జరిగినది. వారు పధే పధే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని కపూర్తలకు రమ్మని ఆహ్వానించేవారు. అందుకు హుజూరు గారు సమయం దొరికనప్పుడు వచ్చెదనని వాగ్దానం కూడ చేసిరి. ఒక సారి సమయం దొరికినప్పుడు సమాచారం ఇచ్చె అవకాశం లేనందున అకస్మాత్తుగా సమాచారం లేకుండానే కపూర్తల రైల్వే స్టేషన్‌కు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేరుకొనిరి. కపూర్తల స్టేషన్‌లో ఒక వ్యతిరేకుడు హుజూర్ గారిని చూడగానే గుర్తు పట్టెను, అతడు వ్యతిరేకుడైనను గొప్పవారి ప్రభావం వారిపై పడుతూనే ఉంటుంది. (మున్షి అరోడే ఖాన్ గారు తెలియజేసిన విషయం ఏమనగా) మేమందరము ఒక దుకాణం వద్ద కూర్చోని మాట్లాడుకుంటున్నాము. ఆ వ్యక్తి పరుగెత్తుకుంటు వచ్చి మీ మిర్జా గారు వస్తున్నారని తెలిపెను. ఆ వార్త వినగానే తలపాగా, చెప్పులు అక్కడే వదిలి ఉట్టికాళ్లతోనే స్టేషన్ వైపు పరుగెత్తుకెళ్ళాను, కొంత దూరం వెళ్లాక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మన ప్రాంతానికి వచ్చేంత అదృష్టవంతులమా అనే ఆలోచన ( పేజి 10లో చదువుము)

# జుమా ప్రసంగము

నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన హాలాండ్ జమాఅత్ వార్షిక బహిరంగ సభ ప్రారంభమవుచున్నది. చాలా సంవత్సరాల తరువాత మీ జల్సాలో పాల్గొను అవకాశంను కూడ అల్లాహ్ తాలా నాకు కల్పించినాడు. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడి అమీర్ గారు జల్సాలో పాల్గొనమని నన్ను ఆహ్వానించుచుండిరి. నాలో కోరిక ఉన్నప్పటికి జమాఅత్ బాధ్యతల వలన నేను పాల్గొనలేక పోయాను. మొత్తానికి అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేను ఈ రోజు జల్సాలో పాల్గొను అవకాశంను పొందాను. గత కొన్ని సంవత్సరాలలో హాలాండ్ జమాఅత్ 1/3 వంతు అభివృద్ధి చెందినది. అనేకులు పాకిస్తాన్ నుండి ప్రస్తానం చేసి హాలాండ్‌కు చేరుకున్నారు. మరి కొందరు క్రొత్తవారు కూడ ఇక్కడి జమాఅత్‌లో చేరినారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ జల్సాల నిర్వాహణను అల్లాహ్ తాలా ఆదేశానుసారం ప్రకటించిరి. మనలో పవిత్రమైన మార్పులు కలుగాలని, మనం ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతను కల్పించాలని, ధార్మిక వాస్తవమును, లక్ష్యమును గ్రహించాలని, మనం అల్లాహ్ తాలా అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమను తమ హృదయాలలో కల్పించుకోవాలని, తమ ఆధ్యాత్మిక, విజ్ఞాన, గుణగణాల స్థితిగతులను మేరుగు పర్చుకోవాలని, అందుకోసం అన్ని విధాలుగా ప్రయత్నించాలని ఈ జల్సాలను నిర్వహించడం జరిగింది.

" చూడండి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు. ఖుల్ ఇన్ కుతుం తుహిబ్బున్నల్లాహ ఫత్తబిఊని యుబిబుకు ముల్లాహు (ఆలే ఇమ్రాన్ : 32) " అనగా నీవిట్లనుము. ఓ ప్రజలారా! ఒకవేళ మీరు అల్లాహ్‌ను ప్రేమించుచున్నచో నన్ను అనుసరించుము. అప్పుడే అతడు మిమ్ములను ప్రేమించును. అనగా మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించినప్పుడు, వారి సాంప్రదాయము ప్రకారం నడుచుకున్నప్పుడు, వారి ఆదేశాలను పాటించినప్పుడు అల్లాహ్ తాలా కూడ ప్రేమించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "అల్లాహ్ తఆలా దృష్టిలో ప్రియులగుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించుట అనివార్యము. మరే మార్గము ద్వారా మీరు అల్లాహ్ తఆలా దరి చేరలేరు. మానవుని జీవిత ఉద్దేశము ఏకైక, సాటిలేని అల్లాహ్ తఆలాను అన్వేషించుటయే కావలెను."

కావున మనం ఇక్కడ ఈ మూడు రోజులు ఎందుకు సమావేశమైనాము అనే విషయాన్ని మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. మన ఆలోచనలు కూడ ఇందుకు అనుగుణముగానే ఉండాలి. ఈ ఆధ్యాత్మిక వాతావరణము నుండి లబ్ది పొందుటకు, తమ స్థితిగతులను మెరుగపరచుకొనుటకు ప్రయత్నించుట, తమలో వున్న దుష్టత్వములను దూరము చేసుకొనుట, దైవస్మరణలో నిమగ్నమగుల, ఇస్తిఘ్ఫార్ వైపు దృష్టి సారించుటకే ఇక్కడ మనము గుబికూడినాము. ఒకవేళ మన ఆలోచనలు ఇందుకు అనుగుణముగా లేనిచో మనం జల్సాలో పాల్గొనడం కూడ వృధానే అవుతుంది.

కాని ఎవరైతే దురదృష్టం కొలది తమ స్వహస్తాలతో దుష్కార్యములు సలిపి దేవుని అనుగ్రహపు ద్వారములను తమపై మూసివేసుకొందురో వారిని కాకుండా నిష్టాపరు లందరిని అల్లాహ్ తాలా కాపాడును.

మనము మన సంతానము, తరాలలో కూడ అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ప్రేమ పుట్టించుటకు ప్రయత్నించవలసిన అసవరమున్నదిచిది అల్లాహ్ తఆలా కరుణించనిదే సాధ్యము కాదని గుర్తుంచుకోగలరు. ఇటు వైపు చాలా శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

సయ్యద్నా అమీరుల్ మువినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్
క్రీ.శ. 27 సెప్టెంబర్ 2019 ( 27 తబూక్ 1398 హి.ష) తేదీన జల్సా సాలాన హాలాండఽ జమాఅ ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన హాలాండ్ జమాఅత్ వార్షిక బహిరంగ సభ ప్రారంభమవుచున్నది. చాలా సంవత్సరాల తరువాత మీ జల్సాలో పాల్గొను అవకాశంను కూడ అల్లాహ్ తాలా నాకు కల్పించినాడు. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడి అమీర్ గారు జల్సాలో పాల్గొనమని నన్ను ఆహ్వానించుచుండిరి. నాలో కోరిక ఉన్నప్పటికి జమాఅత్ బాధ్యతల వలన నేను పాల్గొనలేక పోయాను. మొత్తానికి అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేను ఈ రోజు జల్సాలో పాల్గొను అవకాశంను పొందాను. గత కొన్ని సంవత్సరాలలో హాలాండ్ జమాఅత్ 1/3 వంతు అభివృద్ధి చెందినది. అనేకులు పాకిస్తాన్ నుండి ప్రస్తానం చేసి హాలాండ్‌కు చేరుకున్నారు. మరి కొందరు క్రొత్తవారు కూడ ఇక్కడి జమాఅత్‌లో చేరినారు. మొత్తానికి ప్రపంచములో ఉన్నటు వంటి ఇతర దేశాలలో ఉన్నటువంటి జమాఅత్‌తో పాటు హాలాండ్ జమాఅత్ కూడ తమ సౌకర్యాలు, సౌలభ్యాలతో సంఖ్యా పరంగా అభివృద్ధి చెందుతుంది. లెటరేచర్ వంటి వాటి ప్రచరుణ కూడ ఇక్కడ చాలా గొప్పగా ప్రచురించబడుచున్నాయి. ఒక నూతన కేంద్రము మరియు మస్జిద్ కూడ హాలాండ్ జమాఅత్‌కు లభించినవి. ఇప్పటి వరకు నేను ఆ మస్జిద్‌ను చూడకున్నను మీరు చాలా గొప్ప మస్జిద్‌ను నిర్మించినారు అనే ప్రశంసను అల్మేర్‌లో ఉన్నటువంటి మస్జిద్‌ను గొప్పతనంను గూర్చి ఇతరుల ద్వారా విన్నాను. ఇన్షా అల్లాహ్ వచ్చే వారం ఆ మస్జిద్‌ను ప్రారంభించడం జరుగుతుంది. అనగా సాంప్రదాయక ప్రారంభం. వాస్తవానికి ఆ మస్జిద్‌లో నమాజ్‌లు సల్పుచున్నారు. కాని ఇక్కడ గుర్తుంచుకోవలసిన ముఖ్యవిషయమేమనగా, సంఖ్యా పరంగా అభివృద్ధి చెందడం, సెంటర్‌లను ఏర్పాటు చేయడం, మస్జిద్‌లను నిర్మించడం వంటి కార్యక్రమాలు వాటి లక్ష్యమును నేరవేర్చినప్పుడే ప్రయోజనంను చేకూర్చును. కావున ఇక్కడ ఉన్నటువంటి అహ్మదీయులు ఈ విషయాలలో ఆత్మపరిశీలన చేసుకోవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరిన తరువాత మనం నెరవేర్చవలసిన లక్ష్యయాలు ఏమిటి?అని మనం పరిశీలించుకోవాలి.

నేను ముందుగా తెల్పినట్లు గత కొన్ని సంవత్సరాలలో అనేక మంది అహ్మదీయులు ప్రస్థానం చేసి ఇక్కడి వచ్చారు. ఫలితముగా ఇక్కడి జమాఅత్ సంఖ్య ఘణనీయముగా పేరిగింది. ఎందుకు ప్రస్థానం చేసి వచ్చారు?. ఎందుకనగా ప్రత్యేకించి పాకిస్తాన్‌లో అహ్మదీయులకు ధార్మిక స్వాతంత్రము లేనందున, అహ్మదీయులను మతం పేరుతో హింసించుచునందున, వారి హక్కులను కాలరాస్తున్నందున, ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులు, ఆదేశాలాను సారం వర్తమాన యుగపు ఇమాంను స్వీకరించినందున, ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియ శిష్యుడి బైఅత్ మనం ఎందుకు చేశాము? అని మనలను అల్లాహ్ నామమును స్మరించకుండా మరియు ప్రార్థనలు చేయకుండా అడ్డుకొనుచున్నారు. మస్జిద్‌ల నిర్మాణంతో పాటు మన పిల్లల శిక్షణ కొరకు ఏర్పాటుచేయు కార్యక్రమాలను కూడ నిర్వహించుకోకుండా అడ్డుకుంటున్నారు. అంతేగాకుండా అక్కడి చట్టాల ప్రకారం అక్కడి అహ్మదీయులు తమ తమ గృహాలలో కూడ నమాజ్‌లు సల్పకూడదు. ఖుర్బాని పండుగ రోజు అక్కడి అహ్మదీయులు జంతువులను ఖుర్బాని ఇవ్వకూడదు. అక్కడి చట్టం కూడ ఇందుకు అనుమతించడం లేదు. ఇలా చేసినచో కేసులు పెట్టుచున్నారు.

అందుకు కారణం పేరు గాంచిన ఉలమాలు మరియు వారి చెంచాల మనోభావాలు దెబ్బతింటున్నాయటా!. ఇలాంటి పరిస్థితులలో అనేక మంది అహ్మదీయులు ధార్మిక స్వాతంత్రము ఉన్నటు వంటి దేశాలకు పాకిస్తాన్ నుండి ప్రస్థానం చేసి వెళ్ళుచున్నారు.

మీలో నుండి ఇక్కడికి ప్రస్థానం చేసి వచ్చిన వారికి మత స్వాతంత్రము గలదు, పైగా తమ ఆర్థిక స్థోమతను బట్టి అభివృద్ధి చెందు అవకాశములు కూడ గలవు. కావున పాకిస్తాన్‌లో ఉన్నటువంటి ఆంక్షలు లేకుండా ఇక్కడ ప్రశాంతమైన జీవనం కొనసాగించు అహ్మదీయులందరు అల్లాహ్ తాలాకు గతంలో కన్న ఎక్కువ కృతజ్ఞతలు తెల్పుకోవాలి. ఆపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరిన ఉద్దేశమును పూర్తి చేయుటకు ఎల్లవేళల ప్రయత్నించాలి. తమ ఆధ్యాత్మిక, విజ్ఞాన, సుగుణాలను మేరుగు పరుచుకొంటూ వాటిని పెంపొందించుటకు ప్రయత్నించుకోవాలి. మా ధర్మము ప్రకారం నడుచుకొనుటకు మేము స్వతంత్రులము, మాపై ఎలాంటి ఆంక్షలు లేవని సంతోషించ కూడదు. ఒకవేళ మన ఆచరణలు అల్లాహ్ ఆదేశాలకు అనుగుణముగా లేనిచో, మనం గతంలో కన్న ఎక్కువ సంస్కరణలను అవలంభించినచో, గతంలో కన్న ఎక్కువగా మనం అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమాభిమానాలను బహిర్గతం చేయనిచో అట్టి స్వతంత్రము వలన మనకు ప్రయోజనం ఏమిటి?. ఇలాంటి జల్సాలలో పాల్గొనడం వలన కలుగు లాభమేమిటి?. ఇలాంటి మస్జిద్‌లను నిర్మించడం వలన కలుగు ప్రయోజనమేమిటి?. మనం బైఅత్ హక్కును నెరవేర్చినప్పుడే మనకు నిజమైన స్వతంత్రపు హక్కును చెల్లించిన వారమగుదుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ జల్సాల నిర్వాహణను అల్లాహ్ తాలా ఆదేశానుసారం ప్రకటించిరి. మనలో పవిత్రమైన మార్పులు కలుగాలని, మనం ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతను కల్పించాలని, ధార్మిక వాస్తవమును, లక్ష్యమును గ్రహించాలని, మనం అల్లాహ్ తాలా అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమను తమ హృదయాలలో కల్పించుకోవాలని, తమ ఆధ్యాత్మిక, విజ్ఞాన, గుణగణాల స్థితిగతులను మేరుగు పర్చుకోవాలని, అందుకోసం అన్ని విధాలుగా ప్రయత్నించాలని ఈ జల్సాలను నిర్వహించడం జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలం ఒకచోట జల్సా ఉద్దేశమును తెల్పుచూ ఇట్లనిరి. " బైఅత్‌లో చేరినటు వంటి సత్యవంతులందరు ప్రాపంచిక ప్రేమను చల్లబర్చుకుంటూ, తమ ఆరాధ్యదైవం మరియు అతని ప్రియ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమకు తమ హృదయంలో ప్రాధాన్యత నిచ్చెదమని, పరలోక ప్రయాణం అయిష్టమైనది కానట్లుగా జీవనం కొనసాగించెదమని బైఅత్ ఉద్దేశమును ఈ భవదీయుడిపై బహిర్గతం చేయవలెను." (ఆస్మాని ఫైసలా, రుహాని ఖజాయిన్ సంపుటి 4, పుట 351)

కావున ఇక్కడ ఎంతో స్పష్టముగా తెల్పు విషయమేమనగా మీరు నా బైఅత్ పరంపరలో చేరి కేవలం మాటల వాగ్దానల వరకే పరిమితం కాకుండా సత్యవంతులలో చేరవలెను. అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానం ఇతర అభిమానల కన్న ప్రాధాన్యమైనప్పుడే స్వచ్ఛత విధేయతలో అభివృద్ధి చెందగలరు. అందుకే బైఅత్ నిబంధనలలో వారు ఈ నిబంధనను కూడ విధించిరి. అనగా బైఅత్ చేయువారు అన్ని విషయాలలో అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశానుసారం నడుచుకొందురు. (ఇజాలే అవ్‌హామ్, రుహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 564) నిజమైన అభిమానం ఉన్నప్పుడే మనం మన అన్ని వ్యవహారాలలో అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశాలను మార్గదర్శకాలుగా పాటించగలము. కావున మన బైఅత్ ఉద్దేశమేమిటి అనే విషయాన్ని పదే పదే మనకు గుర్తు చేయుటకే ఈ జల్సాలను నిర్వహించడం జరుగుతుంది. ప్రాపంచిక అభిమానం పూర్తిగా అంతరించి పోయి కేవలం అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమానురాగాలే ప్రాధాన్యత సంతరించుకొనడం సాధారణమైన విషయమేమి కాదు. ఇందుకోసం చాలా వరకు కృషి చేయవలసి ఉంటుంది. మనం బైఅత్ వాగ్దానం చేసిన తరువాత దానిని సాధించుటకు శ్రమించ వలసి ఉంటుంది. మనకు మన ప్రాపంచిక వ్యాపారాలను మన ఆరాధనల కోసం త్యాగం చేయవలసి ఉండును. అల్లాహ్ తాలా హక్కును నెరవేర్చుటకై ప్రాపంచిక పనులను త్యాగం చేయవలసి ఉండును. అల్లాహ్ సామిప్యం నుండి మనలను అడ్డుకొను దాని నుండి మనం దూరముగా ఉండవలెను. ఒకవేళ మన వ్యాపారాలు, మన ఉద్యోగాలు అల్లాహ్ తాలా హక్కులను చెల్లించుటలో అవరోదంగా నిలుస్తున్నచో మనం హజ్రత్‌మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో పరిగణించబడుటకు వాటి నుండి మనం దూరముగా ఉండవలెను. ఆ ఆటంకములను తొలిగించుకొనుటకు ప్రయత్నించవలెను. అదే విధముగా మనలో ఉన్నటు వంటి గర్వమును, గౌరవంను, ప్రాముఖ్యతను, స్వార్థపు ఆలోచనలు మనలను అల్లాహ్ మరియు అతని దాసుల హక్కులను నెరవేర్చుటలో అవరోదముగా నిలుస్తున్నచో వీటన్నింటిని వదిలివేయవలెను. ఎందుకనగా ఇవన్నియు దైవాదేశమునకు వ్యతిరేకములు. దేవుని దాసుల హక్కులను చెల్లించమని కూడ అల్లాహ్ తాలా ఆదేశించెను. ఆ ఆదేశాన్ని తిరస్కరిస్తూ మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో ఉన్నటున వంటి లక్ష్యమును నెరవేర్చిన వారలము కాము.

మరల వారు (అ) మనకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల అభిమానంను గూర్చి శ్రద్ధను కల్గింపజేసిరి. మానవులందరిపై గల ప్రేమాభిమానాల కంటే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై మాత్రమే ప్రేమాభిమానాలు అధికముగా ఉండవలెనని వారు (అ) ఎంతో స్పష్టముగా తెలియజేసిరి. అన్ని ప్రేమలపై ప్రాధాన్యతను సంతరించు కోవలెను. ఎందుకనగా నేడు రసూలుల్లా హ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారానే అల్లాహ్ తాలా వరకు చేరుకోవచ్చును. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలకనుగుణముగా నడుచుకుంటూ, వారి సాంపద్రాయమును అవలంభిస్తూనే మనం అల్లాహ్ తాలాను చేరుకోగలము. దుఆలు ఆమోదింపబడుటకు, మన తుది క్షణాలు సవ్యముగా ఉండుటకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే మధ్యవర్తికులు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

" చూడండి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు. ఖుల్ ఇన్ కుతుం తుహిబ్బున్నల్లాహ ఫత్తబిఊని యుబిబుకు ముల్లాహు (ఆలే ఇమ్రాన్ : 32) " అనగా నీవిట్లనుము. ఓ ప్రజలారా! ఒకవేళ మీరు అల్లాహ్‌ను ప్రేమించుచున్నచో నన్ను అనుసరించుము. అప్పుడే అతడు మిమ్ములను ప్రేమించును. అనగా మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించినప్పుడు, వారి సాంప్రదాయము ప్రకారం నడుచుకున్నప్పుడు, వారి ఆదేశాలను పాటించినప్పుడు అల్లాహ్ తాలా కూడ ప్రేమించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "అల్లాహ్ తఆలా దృష్టిలో ప్రియులగుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించుట అనివార్యము. మరే మార్గము ద్వారా మీరు అల్లాహ్ తఆలా దరి చేరలేరు. మానవుని జీవిత ఉద్దేశము ఏకైక, సాటిలేని అల్లాహ్ తఆలాను అన్వేషించుటయే కావలెను." మనము కేవలం ఏకైక, సాటిలేని అల్లాహ్ తఆలాను అన్వేషించవలెననే ఏకైక ఉద్దేశము నిర్ధారించుకోవలెను. మరే దానిని అన్వేషించకూడదు, "అల్లాహ్ తఆలాకు ఎదురుగా మరెవరికి ప్రాధాన్యత ఇవ్వకూడదు. అన్యారాధన, దురాచారముల నుండి దూరముండవలెను. దురాచారములకు, తుచ్ఛ కోరికలకు తలొగ్గ కూడదు.'' ఇట్లనిరి. ''నేను పదే పదే మీకు తెలుపునదేమనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన మార్గము తప్ప మరొక మార్గము ద్వారా మానువుడు ఎన్నడు సఫలము పొందలేడు. మనకంటూ ఒకే ఒక ప్రవక్త గలడు. వారిపైనే పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథము అవతరించినది. దానిని అనుసరించే మనం అల్లాహ్ సన్నిధికి చేరుకోగలము. " (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 121-122)

ఇట్లనిరి. మీరుగుర్తుంచు కోవలసిన దేమనగా, పవిత్ర ఖుర్ఆన్, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను అనుసరిస్తూ, నమాజ్ మరియు రోజాలను వాటి నియమావళి ప్రకారంగా ఆచరించుము. ఇవి కాకుండా మరేవి కూడ అల్లాహ్ అనుగ్రహములను, శుభములను తెరుచునట్టి తాళం చెవిని అందించలేవు. ఇదే ఒక మార్గము. ఈ మార్గము కాకుండా మరే మార్గము లేదు. కావున ఈ శుభములను పొందుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమాభిమానాలను కల్గి ఉండవలెను. ఆ అభిమానం వలనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి

వసల్లం ఆదేశాలను ఆచరించుటకు ప్రయత్నించవలెను. ఒకవేళ ఇలా కానిచో నా బైఅత్‌లో చేరినను ఎలాంటి ప్రయోజనం చేకూరదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో స్పష్టముగా తెలియపర్చిరి. మీరు ఈ జల్సాలో పాల్గొనడం కూడ నిష్ప్రయోజనమే అవుతుంది. వారు (అ) ఇట్లనిరి. నేను అల్లాహ్ తాలా యొక్క ప్రేమికుని ఇష్టసకుడను. కావున మీరు నా బైఅత్ పరంపరలో ఉండగోరినచో మీరు కూడ నా ప్రియనేస్తం పట్ల ప్రేమను కల్గి ఉండడం తప్పని సరి.

మరల ఇట్లనిరి. తమలో పవిత్ర స్థితిని కల్పించుకొనుము. అనగా ప్రాపంచిక ఆట పాటలు, ఐశ్వర్యము, తళుకు బెళుకు నుండి తమను తాము దూరముంచుకోగలరు. మీ ప్రతి కర్మ అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములకనుగుణంగా యుండవలెను. ఆదాయము కొరకు పని చేయుట, వ్యాపారము చేయుట నిశ్చయముగా నిషేధము కాదు. అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్‌లు కూడ వ్యాపారములు చేసేవారు. వారు వ్యాపారాలు, వ్యవహారాలు చేసేవారు. వారు లక్షల, కోట్ల రూపాయలలో వ్యాపారాలు చేసేవారు. ఇచ్చి పుచ్చుకోవడాలు, ఆస్తులను కొనుగోలు చేసేవారు. అయినా కూడ అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ప్రేమ వారిలో అధికంగా యుండేది. అల్లాహ్ తఆలా ఆరాధన హక్కులు కూడ చెల్లించాలని, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములను పాటించాలనే వ్యాకులత వారిలో ఎల్లప్పుడు యుండేది. మన ప్రియమైన అల్లాహ్ మనతో దూరమయ్యే ఎటువంటి పని మనతో జరగకూడదని వారు జాగ్రత్త పడేవారు. గత కొన్ని జుమాలలో నేను అనుచరుల ప్రస్తావనను ప్రస్తావించుచున్నాను. అనేక మంది అనుచరుల ఉదాహరణలు మన ముందు గలవు. వారు ఏ విధముగా ప్రార్థనలు చేసేవారు?, వారు ఏ విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల విధేయతను ప్రదర్శించేవారు?. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి ఉన్నటువంటి ప్రేమాభిమానాలు ఏవిధముగా గలవు?. అందుకే వారు మన ప్రియ ప్రవక్త మాతో కోపగించుకోకూడదని జాగ్రత పడేవారు. కావున మన హృదయాలలో ఉండవలసిన విషయ మేమనగా ఎన్ని ప్రాపంచిక కార్యకలాపాలు, వ్యాపారములు నిర్వహిస్తు న్నప్పటికి మనలో అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల గల అభిమానంలో ఎలాంటి తగ్గుదల ఉండకూడదు. ఇన్షా అల్లాహ్ . అందుకోసము మనం సాధ్యమైనంత వరకు అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశానుసారం నడుచుకొనుటకు ప్రయత్నించవలెను. ఆపై తమ స్థితిగతులను చక్కదిద్దుకొనుటకు, జల్సా ఆధ్యాత్మిక వాతావరణము నుండి ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. అందుకే మనం ఈ మూడు రోజుల కొరకు ఇక్కడ సమావేశమైనాము.

కావున మనం ఇక్కడ ఈ మూడు రోజులు ఎందుకు సమావేశమైనాము అనే విషయాన్ని మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. మన ఆలోచనలు కూడ ఇందుకు అనుగుణముగానే ఉండాలి. ఈ ఆధ్యాత్మిక వాతావరణము నుండి లబ్ది పొందుటకు, తమ స్థితిగతులను మెరుగుపరచుకొనుటకు ప్రయత్నించుట, తమలో వున్న దుష్టత్వములను దూరము చేసుకొనుట, దైవస్మరణలో నిమగ్నమగుల, ఇస్తిగ్ఫార్ వైపు దృష్టి సారించుటకే ఇక్కడ మనము గుమికూడినాము. ఒకవేళ మన ఆలోచనలు ఇందుకు అనుగుణముగా లేనిచో మనం జల్సాలో పాల్గొనడం కూడ వృధానే అవుతుంది. ఈ మూడు రోజులను ఒక శిక్షణ శిబిరంగా భావించుట, తమ కర్మలలో మిగిలిన లోపాలను దూరము చేసుకొనుటకు ప్రయత్నించుటయే వివేకమైన పని. మన స్థితులలో ఉన్నటు వంటి బలహీనతలను మనం దూరం చేసుకోవలెను. మానవుడు ఒక స్థితి నుండి మరొక స్థితికి మారినప్పుడు తనలో ఉన్నటువంటి లోటుపాటులను దూరం చేసుకొనుటకు ప్రయత్నించవలెను. జల్సా ప్రయోజనాలను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి.

“ సాధ్యమైనంత వరకు మిత్రులందరు దేవుని వాఖ్యాలను వినుటకు, దుఆలలో పాల్గొనుటకు నిర్ణయిత తేదిలలో చేరుకోవలెను.” మరల ఇట్లనిరి. “ ఈ జల్సాలో విశ్వాసం, నమ్మకం, విజ్ఞతను పెంపొందించు నట్టి వాస్తవాలను, సత్యాలను వినిపించు కార్యక్రమములు ఏర్పాటు చేయబడును. ” (ఆస్మాని ఫైసలా, రుహాని ఖజాయిన్ సంపుటి 4, పుట 351-352)

విశ్వాసము, నమ్మకములో అభివృద్ధి చెందుట మరియు విజ్ఞానములో ప్రగతి సాధించుటయే జల్స ఉద్దేశము. వారు (అ) మరొక సందర్భములో ఈ విధముగా తెల్పిరి. “ ప్రాపంచిక జాతరల వలే దీనిని ఒక జాతరగా భావించకుము. ” (షహాదతుల్ ఖుర్ఆన్, రుహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 395) ఇందులో గుమికూడి, అల్లరి, ఆందోళన చేసి, తమ సంఖ్యను ప్రదర్శించుట దీని ఉద్దేశము కాదు. కావున జల్సలో పాల్గొంటున్న ప్రతి వ్యక్తిపురుషుడు, స్త్రీ, యువకుడు, వృద్ధుడు ప్రతి ఒక్కరు ఇటువైపు దృష్టిసారించవలసిన అవసరమున్నది. అతని విశ్వాసము, నమ్మకము పెరగవలెను. తద్వారా అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ప్రేమ రెట్టింపగును. ఒకవేళ మనకు అల్లాహ్ తాలా స్థాయి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థానము తెలియనిచో, పైగా దేవుని ఉనికిపై మనకు పూర్తి నమ్మకం లేనిచో మనం ఏ విధముగా విశ్వాసం, వివేకంలో ప్రగతి సాధించగలము. ఈ వివేకంలో ప్రగతి సాధించినప్పుడే మన విశ్వాసం పటిష్టమవుతుంది. ప్రగతి చెందుతుంది.

మనము కేవలము ఉత్సాహము కొరకు ఒక చోట సమావేశ మైనామని మనము భావించరాదు. కావున అనవసర మాటలు మాట్లాడి వెళ్లిపోవుట మన ఉద్దేశము కాకూడదు. ఇటువంటి భావనతో వచ్చినచో జల్స నిరర్థకమగును.

సత్కర్మలు చేయాలని తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.“ అల్లాహ్ తఆలా సంతృప్తి పడాలని. అతడు సంతోషించాలని, అతని ఆదేశములను పాటించుటకు మాత్రమే సత్కర్మలు చేయవలెను. పుణ్యము లభించుననే ఆలోచన రాకూడదు.” ఇది నిజమైన ప్రేమ తత్వజ్ఞానము. అల్లాహ్ తఆలాతో వున్న ప్రేమ వలన అతని ఆదేశములను పాటించవలెను. ఇందులో అతని ప్రార్థనలు కూడ గలవు. అల్లాహ్ తఆలా దాసుల హక్కులు కూడ గలవు. అల్లాహ్ ఫలితము నొసంగునని అతని ఆదేశములను పాటించకూడదు. ఇది నిజమైనచో అల్లాహ్ తఆలా ఎవరిని ఫలితము నొసంగకుండా వదలడు. ‘ఇన్నల్లాహ లా యుజీవు అజ్రల్ ముహ్సినీన్’ అనగా అల్లాహ్ తఆలా ఉపకారుల ఫలితమును వృధా చేయడు. కాని పుణ్యము చేయువాడు ఫలితమును దృష్టి యందుంచుకోకూడదు.(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 371-372)

ఎలాంటి ఆశ, బహుమానమును ఆశించకుండా పుణ్యము చేయుటయే నిజమైన సత్కర్మ అనబడును. ఈ ప్రామాణికమును దృష్టి యందుంచుకొనియే మనం అతని దాసులతో మంచిగా వ్యవహరించ వలెను. పరస్పరం హక్కులను చెల్లించుకొనుటకు ప్రయత్నించవలెను. ఎందుకు చెల్లించాలి?. ఎందుకనగా మీరు పరస్పరం హక్కులను చెల్లించు కొనుము అని అల్లాహ్ తాలా ఆదేశించినాడు గనుక. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఆదేశించారు గావున. ఇది హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయము గనుక. మీరు పరస్పరం హక్కులను చెల్లించుకోండి, ఉత్తమముగా వ్యవహరించుకోండి, మీకు దేవుని దాసుల నుండి ప్రతిఫలము లభించినను లభించకున్నను అల్లాహ్ తఆలా తప్పక సత్కర్మకు ఫలితము నొసంగును అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించినందున. కావున మన దైవం మనతో పై విధముగా వ్యవహరించినప్పుడు మనం అతని ప్రీతిని పొందుటకు అతని ఆదేశాను సారం అనుసరించ వలెను. అతని ఆదేశాను సారమే అన్ని రకాల చెడుల నుండి దూరముండుటకు ప్రయత్నించవలెను.

ఈ దేశములకు వచ్చినప్పుడు, ఇక్కడి పరిస్థితులు, ఇక్కడి స్వేచ్ఛ, ఈ అభివృద్ధి చెందిన దేశాలలో ఉన్నటు వంటి వ్యసనాల నుండి తమను తాము ఎల్లప్పుడు రక్షించుకొనుటకు ప్రయత్నించ వలెను. కొన్ని సార్లు

| ఇమామ్ వాఖ్యములు | “ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

సౌకర్యవంతమైన జీవితము సత్కార్యములు ఆచరించుటలో అవరోధముగా నిలుచును. పరిస్థితులు మేరుగు పడడంతో మానవులు తమ గతంను మరిచిపో తుంటారు. ఫలాన ప్రాపంచిక కార్యమును మనము చేపట్టినచో మనకు బహుశా నష్టము వాటిల్లునని కొందరు భావించెదరు. కాని అల్లాహ్ తాలా మాత్రం సిరి సంపదలను నొసంగువాడను నేనని తెలుపుచున్నాడు. సాధారణముగా ప్రాపంచికములో మునిగిపోయిన వారిలో ఈ లక్షణాలను మనము చూస్తూనే ఉంటాము. ఎక్కడ వారికి నష్టము వాటిల్లుతుందో అనే భయంతో వారు దేవుని హక్కులను కూడ చెల్లించుటకు భయపడుదురు. దురదృష్టవ శాత్తు మనలో కూడ కొందరు ఇలాంటి ఆలోచనలు గలవారు కలరు. వారు తమ పనుల కొరకు నమాజ్‌లను త్యాగం చేస్తుంటారు. నమాజ్ వేళ అవుతుండగా, వారు ప్రాపంచిక పనుల కొరకు నమాజ్‌లను వదిలి వేస్తుంటారు, కొన్ని సార్లు నమాజ్‌లను జమా చేస్తూంటారు, మరి కొన్ని సార్లు నమాజ్‌లను మర్చిపోతుంటారు. కాని ప్రాపంచిక పనిని మాత్రం వదిలి పెట్టరు. ఇలాంటి స్థితి నుండి తమను తాము కాపాడుకొనుటకు ప్రయత్నించవలెను. లేకపోతే తమ బాధ్యతను పూర్తి చేసుకోవలెనన్న ఆలోచనతో త్వర త్వరగా నమాజ్‌లను సల్పుదురు. నేను ముందుగా తెల్పినట్లుగా దీనిని అల్లాహ్‌పై గల ప్రేమ అని అనరు. ఇది కేవలం ప్రాపంచికము పట్ల ఉన్నటు వంటి ప్రేమకు చిహ్నం మాత్రమే. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ హక్కు చెల్లించదలచినచో అల్లాహ్ తఆలా ఆరాధన హక్కు కూడ చెల్లించవలెను. అల్లాహ్ తఆలాను వ్యక్తిగతంగా ప్రేమించుచు అతని ఆరాధన హక్కును చెల్లించాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనకు సూచించిరి. (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 107)

ఇదే వాస్తవం. అల్లాహ్ తాలా ప్రార్థనల హక్కులను ప్రేమతో చెల్లించుటకు ప్రయత్నించుము. అంతేగాని దీనినొక బాధ్యతగా చెల్లించకుము. ఆ బాధ్యతను చెల్లించుటలో అభిమానం కూడ ఉండవలెను. దానిలో మమేకమై ప్రార్థనలు చేయవలెను. వ్యక్తిగత ప్రేమతో అల్లాహ్ తఆలాను ఆరాధించినప్పుడు ప్రాపంచిక ఉద్దేశములన్ని సమసిపోవును. అప్పుడు ధార్మికతకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చే వాస్తవము అర్థమగును. ప్రాపంచిక ఉద్దేశములు సమసిపోయినప్పుడు అల్లాహ్ తఆలా ఊహించని మార్గముల ద్వారా మానవునికి ఆహారము నొసంగును. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. 'వమయ్యత్తఖిల్లాహ యజ్అల్లహు మఖరజన్ వయర్‌జుక్‌హు మిన్ హైసు లా యహ్‌తసిబ్' అనగా అల్లాహ్ తఆలా నిష్టాపరతను పాటించిన వ్యక్తికి అల్లాహ్ తఆలా ఊహించని విధంగా ఏదో ఒక మర్గాన అతనికి ఆహారము నొసంగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. సుఖము పొందుటకు నిష్టాపరతయే సూత్రము. అల్లాహ్ తఆలా తన దాసులను వృథా చేయడనే విషయము నిజమైనదే. వారు ఇతరులను యాచించే పరిస్థితి వారికి ఎదురు కానివ్వడు. ఒక వ్యక్తి దైవభీతి కలిగి, నిజమైన నిష్టాపరుడైనచో అతని ఏడు తరాల వరకు అల్లాహ్ తఆలా శుభము కలిగించునని నా నమ్మకము. (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 245)

కాని ఎవరైతే దురదృష్టం కొలది తమ స్వహస్తాలతో దుష్కార్యములు సలిపి దేవుని అనుగ్రహపు ద్వారములను తమపై మూసివేసుకొందురో వారిని కాకుండా నిష్టాపరు లందరిని అల్లాహ్ తాలా కాపాడును.

మరల వారిట్లు తెల్పిరి. " మానవుడు అన్ని రకాల మాధ్యామాలను బుడిద చేయవలెను. కేవలం దైవాభిమానపు మాధ్యమమునే ఆధారము చేసుకోవలెను. ..... ఎవరైతే దేవుని వారలగుదురో దేవుడు కూడ వారి వాడగును. ఇది సత్యం. " మరల ఇట్లు తెల్పిరి. " దేవుని శుభములు, అనుగ్రహములు నీపై బహిర్గతమగుట్లుగా నీవు పరివర్తనం చెందుము. ఎవరి జీవితమైతే కేవలం ప్రాపంచిక భోగభాగ్యాలకే పరిమితమై సుఖాలను కల్గిస్తుందో అలాంటి జీవితం అతనికి ఎలాంటి ప్రయోజనంను చేకూర్చును?. నా వయస్సు పెరుగవలెను. నేను ఈ ప్రపంచ సుఖాలను, భోగభాగ్యాలను అనుభవించాలి అని ఉద్దేశం గల వారికి వారి వయస్సు వారికి ఎలాంటి ప్రయోజనంను చేకూర్చును. అందులో దేవునికి ఏ మాత్రం భాగం లేదు. అతడు తన జీవితాన్ని కేవలం రుచికరమైన భోజనాన్ని ఆస్వాదించడం, కంటి నిండా నిద్ర పోవడం, భార్య పిల్లలతో, భవనాలలో, గుర్రాలతో విహారం చేయడం, తోటలు పెంచుకోవడం, కోటలు కట్టించుకోవడంతోనే ముగించును. అతడు కేవలం తిండి కోసమే పుట్టినవాడు. కడుపు పూజ చేయువాడు. " ఇలాంటి వారు దేవుని దాసులు కాజాలరు. అతనిని ఆరాధించువారు కాజాలరు. ఒక విధముగా దాసులే అనబడరు. వారు కేవలం తమ స్వార్థం కోసం, తమ ఉనికి కోసం ప్రార్థనలు చేస్తుంటారు. వారి లక్ష్యము కేవలం మాకు ఆస్తులు ఉండాలి, సిరి సంపదలు ఉండాలి. భవనాలు ఉండాలి, కార్లు ఉండాలి. పూర్వకాలంలో గుర్రాలను పెంచుకునే వారు. అందుకే ఇక్కడ కూడ గుర్రాలను గూర్చిన ఉదాహరణను ఇవ్వడం జరిగింది. కాని నేడు కార్లను కొనుగోలు చేస్తున్నారు. అందులో కూడ చాలా విలువైన, ఖరీదైన కార్లు గలవు. ఇవి జీవిత లక్ష్యము కాకూడదు. హా॥ ఒకవేళ అల్లాహ్ తాలా అనుగ్రహించినచో వాటి నుండి ప్రయోజనం పొందవచ్చును. అంతేగాని వాటినే లక్ష్యముగా భావించకూడదు. ఒకవేళ వారు వాటికే అంకితమైపోయినచో వాటి బానిసలే అనబడుదురు. వాటినే ఆరాధించు వారు అనబడదురు. ఇలా వారు కేవలం వారి స్వార్థ ప్రయోజనాలను ఆరాధించువారు కాగలరు. ఇట్లనిరి. " అలాంటి వారు తమ జీవిత పరమార్థమును, ఆరాధ్యుడను కేవలం తమ మనోభావాలనే, మనో వాంచలనే నిర్ధారించుకున్నారు. కాని అల్లాహ్ తాలా మాత్రం మానవుని జీవిత పరమార్థమును, అతని జీవిత లక్ష్యమును కేవలం అల్లాహ్ ఆరాధనయే అని తెలిపెను. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. వమా ఖలఖుతుల్ జిన్నా వల్ ఇన్సా ఇల్లా లియాబుదూన్ (అజ్జారియాత్ :57) అనగా నేను మానవులను, జిన్నాతులను కేవలం నా ఆరాధనత కొరకే సృష్టించుకున్నాను. కావున ఇక్కడ తీర్మాణించబడింది. అనగా కేవలం దైవారాధనయే జీవిత పరమార్థం కావలెను. ఈ లక్ష్యము కొరకే ఈ ప్రపంచిక దైనందిన కార్యక్రమాలు గలవు. కాని ఇందుకు భిన్నముగా , ఈ లక్ష్యయానికి వ్యతిరేకముగా ఇతరుల కోరికలు గలవు. "

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 246-247)

నేడు పెద్ద సంఖ్యలో ప్రజలు దైవ ఉనికిని నిరాకరిస్తున్నారు. కావున అల్లాహ్ తఆలా ప్రేమను మనలో పుట్టించుకొని ప్రపంచానికి దైవ ఉనికి గురించి తెలియజేయగలరు. అప్పుడే మనము ఈ జల్సా ఉద్దేశమును పూర్తి చేసినవారమగుదుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ హక్కును చెల్లించినవారమగుదుము. మనము మన సంతానము, తరాలలో కూడ అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ప్రేమ పుట్టించుటకు ప్రయత్నించవలసిన అవసరమున్నదిచిది అల్లాహ్ తఆలా కరుణించనిదే సాధ్యము కాదని గుర్తుంచుకోగలరు. ఇటు వైపు చాలా శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాక్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

ఒక ఆఫ్రికన్ మౌల్వీ పెద్ద వయస్సు వారికి ఖుర్ఆన్ కరీమ్ నేర్పిస్తున్న వీడియోను కొన్నిరోజుల క్రితంఎవరో చూపినారు. చిన్నతప్పుకు కూడ ఘోరంగా శిక్షించుచున్నారు. 17,18సంవత్సరాలు, ఆపై బడినవారు ఖారీలవలె ప్రతి అక్షరాన్ని స్పష్టంగా ఎలా పలుకగలరు? అది వారి మాతృ భాష కూడ కాదు. ఫలితంగా ప్రజలు ఖుర్ఆన్ కరీమ్ పఠణము నుండి పారిపోవుదురు. అందు వల్లనే అరబ్ యెతరులలో అధికులకు ఖుర్ఆన్ పఠణము రాదు. కావున ఖుర్ఆన్ కరీమ్ చదివిచాలన్నచో దానిపట్ల శ్రద్ధ, అభిమానం పెంపోదేలా చదివించాలి. గత కొంత కాలం క్రితమే బైఅత్ చేసి, ఇక్కడే నివసించుచున్న ఒక జపాన్ స్త్రీ కొన్ని రోజుల క్రితం నా వద్దకు వచ్చి అల్లాహ్ దయవల్ల తాను ఖురాన్ కరీమ్ మూడు సందత్సరాలలోనే పూర్తి చేసినారని తెలిపినారు. కొంత భాగాన్ని వినిపించ తలచినారు. నేను వినిపించమన్నాను. ఆమె ఆయతుల్ కుర్సీ ఆశ్చర్యకరమైన రీతిలో లీనమై పఠించినారు. ఖుర్ఆన్ కరీమ్‌తో ప్రేమకలిగి, దానిలో లీనమై పఠించుటయె ముఖ్యము.

ఖారీలవలే గొంతులో నుండి ఉచ్చరింప జేయుట ముఖ్యం కాదు. అల్లాహుతాలా కలివి చదవమని ఆజ్ఞాపించినాడు. నెమ్మదిగా, సాధ్యామైనంత వరకు పదాల్ని స్పష్టంగా పలుకుతు పఠించాలి. అరబ్బులలాగే తాము కూడ స్పష్టంగా పలుకుట సాధ్యంకాదు. వారిలోనె పెరిగి,పెద్దైన వారు తప్ప అరబ్‌యేతరులు కొన్ని పదాలను స్పష్టంగా పలకలేరు. అలాగే జపాన్ వారు కూడ కొన్ని పదాలను పలకలేరు. ఉదా॥ (నా వద్ద వినిపించిన) స్త్రీ కూడ 'ఖా'ను 'హా' లాగే పలుకుతున్నది. 'ఖా'మరియు 'హా' లలో తేడా లేకుండా పోయుంది. ఈమె ఖుర్ఆన్ కరీమ్ పఠణము వినుట ద్వారానాకు అర్ధమైనదే మనగా! జపానీలందరు కాకపోయిన వీరిలాగే అధికులు కొన్నిపదాలను పలకలేరు. అయితే అల్లాహ్‌తాలా గ్రంధంతో అభిమానమే ముఖ్యము అంతేకాని ఖారీలు అయ్యి కపటముతో పోటీలలో పాల్గొనుట కాదు. హజ్రత్ బిలాల్ (ర.జి) 'అష్‌హాదు'కు బదులు 'అస్‌హాదు' అనుట పట్ల అల్లాహ్‌తాలా, ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లంకు గల ప్రేమాభిమానానికి ఏ ఖారీ,అరబ్బు సాటి రారు.

(సేకరణ: ఖుత్‌బాత్ మహ్మూద్ సంపుటి 15 పుట 470)

ముస్లీమేతరులు కూడ జామాత్‌లో చేరి ఇస్లాం స్వీకరిస్తున్నారు. నేను తెలిపినట్లు ముసల్మానులలోను చాలా మందికి ఖుర్ఆన్ కరీమ్ పఠనము రాదు. వారిని కూడ ఖుర్ఆన్‌కరీమ్ చదివించాలి, ఆఫ్రికాలోను మన ముబల్లిగ్‌లు మొదటినుండి ఖురాన్‌కరీమ్ మాత్రమేకాదు, ఖాయిదాహ్ సైతం చదివిచిన సందర్భాలు అనేకం కలవు. కావున ఖుర్ఆన్‌కరీమ్ చదివించు అధ్యాపకులు దానిపట్ల అభిమానం,శ్రద్ధ పెంపొందెలా చదివించాలి. ఈ జపాన్ స్త్రీకి ఖుర్ఆన్‌కరీమ్ పఠణం నేర్పించుటయెకాక దానిపట్ల అభిమానాన్ని కూడా పెంపొందిచిన పాకిస్తాన్ స్త్రీకి కూడా అల్లాహ్‌తాలా ఉత్తమ ప్రతిఫలాన్ని ప్రసాధించుగాక!

కావున ఖారీల వలె పఠణం చేయుట ముఖ్యం కాదు. లేదా సరియైన ఉచ్ఛరణ రానిచో ఖుర్ఆన్‌కరీమ్ పఠణాన్ని విడువరాదు. ఖుర్ఆన్ కరీమ్‌ను తప్పక పఠించాలి మరియు సరిగ్గా ఉచ్ఛరిచుటకు కృషి చేయాలి. పదాలను సరిగ్గా పలకలేకపోతున్నామని, లేదా పలుకుట చాలా కష్టమని భావించి ఖుర్ఆన్ కరీమ్ పఠణాన్ని వదలరాదు. ప్రతి అహ్మదీ ఖుర్ఆన్‌కరీమ్‌ను ప్రతి రోజు పఠించాలి. సాధ్యమైనంత వరకు పదాల్ని సరిగా ఉచ్ఛరించుటకు మరియు మెరుగుపడుటకు కృషి చేయాలి.

హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ (ర.జి) ఒక చోట ఇట్లు తెలిపినారు÷ ఖారీల వలె మనము ఉఛ్ఛరించాలను కోవడం సరైనది కాదు, ఎందుకనగా! అల్లాహ్‌తాలా అరబ్‌యేతరులకు ఆ శక్తిని ఇవ్వలేదు. కీ॥శే॥ నా భార్య ఉమ్మె తాహిరహ్ ఇలా అనేవారు! వారి తండ్రి గారికి ఖుర్ఆన్ కరీమ్ పఠించు, ఇతరులకు నేర్పించుట పట్ల చాలా శ్రద్ధ ఉండేది. వారు బాలలకు నేర్పించుటకు ఒక అధ్యాపకుణ్ణి నియమించిరి. మరియు బాలికలకు నేర్పించు భాధ్యతను కూడా వారికే అప్పగించారు. వారు' మేము పదాలను సరిగా ఉఛ్ఛరించాలని మా వేళ్ళలో కఱ్ర పుల్లలు పెట్టి నొక్కెవారు (కొందరు పెన్సీల్లను పెట్టి నొక్కుతారు), చాలా కొట్టేవారు. మన పంజాబీల ఉఛ్ఛరణ వేరుగా ఉంటుంది. అరబ్బుల వలె మనము ఉఛ్ఛరిచలేము.

(సేకరణ: అల్ ఫజల్ 11 అక్టోబరు 1961 పుటలు 2,3 సంపుటి 15/50,నేం 235)

హజ్రత్ ముస్లేహ్ మౌఊద్(ర.జి) ఒక అరబ్ వ్యక్తి గూర్చి ప్రస్థావించినారు, దీనినే నేను గత ప్రసంగంలో తెలిపినాను. ఒక అరబ్ వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ సందర్శణానికి రాగా వారు రెండు, మూడు సార్లు 'సాద్' ను ఉపయోగించగా,'మీకు 'సాద్' పలుకుటయె రాదు మీరు మసీహ్ మౌఊద్ ఎలా కాగలిగారు' అని అన్నాడు. ఇది చాలా తప్పు. ప్రతి దేశ ఉఛ్ఛరణ శైలి వేరుగా ఉంటుంది. తాము 'నాతిఖీన్ బిస్సాద్' అని స్వయంగా అరబ్బులే అంటారు. దానిని భారతీయులు సరిగ్గా పలకలేరు. ముస్లిహ్ మౌఊద్ ఇలా తెల్పిరి: భారతియులు దానిని 'ద్వాద్' లేదా 'జ్వాద్' అని పలుకుతారు. కాని దాని సరైన ఉఛ్ఛరణ వేరుగా ఉంటుంది. తాము 'నాతి ఖీన్ బిస్సాద్' అని, ఇతరులు దానిని సరిగ్గా ఉఛ్ఛరించ లేరని స్వయంగా అరబ్బులే అంటారు. అలాటప్పుడు విమర్శించు అవకాశమే లేదు.

(సేకరణ: అల్ ఫజల్ 11 ఆగష్టు 1961, పుట 3 సంపుటి 15/50,నెం-235)

ఇదే విషయాన్ని అరబ్ అహ్మదియులు కూడ ధృష్టిలో ఉంచుకొవాలి. చాలా మంది అర్ధంచేసుకుంటారు కాని కొందరు గర్వాన్ని ప్రదర్శిస్తుంటారు. ఒక పాకిస్తాన్ స్త్రీ వివాహం అరబ్ వ్యక్తితో జరిగింది. ఆమె కూడ తన గొంతులో నుండి పదాలను తీస్తు సరిగ్గానె ఉఛ్ఛరిస్తున్నాని భావించేది. కాని ఆమెకు సరిగ్గా పలుకుట రాదు. ఈ విషయము ఆమె వరకే పరితమైనచో ఏసమస్యలేదు, నేను తెల్పవలసిన అవసరము లేకుండెను కాని ఆమె కొన్ని సమావేశలలో పాల్గొని హేళనచేస్తూ పాకిస్తానీలు కొన్నిపదాలను పలకలేరని, ఖుర్ఆన్ కరీమ్ సరిగా చదవలేరని, అరబ్బి ఉఛ్ఛరణ సరిగ్గరాదని, ఈమె అనుటచే అరబ్బులు హేళనచేస్తారని నాకు తెలిసింది. అరబ్బులందరు ఇలాగే హేళన చేస్తారని నేను భావించుటలేదు. వారి కుటుంబం ఇలా చేస్తుందనుకుంటా, ఇస్లాంలో అన్ని జాతుల వారి హృదయాలను గెల్చుకుని అల్లాహ్‌తాలా గ్రంధాన్ని పరిచయం చేస్తూ దాని పట్ల వారి హృదయాలలో ప్రేమను పెంపొందిచాలి. వారిలో ప్రతి ఒక్కరి ఉఛ్ఛరణ వేరువేరుగా ఉంటుంది. ఖుర్ఆన్ కరీమ్‌తో గల ప్రేమవల్ల ప్రతి ఒక్కరు దానిని శ్రేష్టంగా పఠించుటకు కృషి చేస్తారు, చేయాలి. మరియు కలిపి చదువుటను దృష్టిలో ఉంచుకోవాలి. ఇందుకై సరైన ఉఛ్ఛరణ తెలిసినవారు ఈ నవ ముస్లీంలకు చేతనైన సహయాన్ని చేయాలి తప్ప అవహేళన చేయరాదు.






వివిధ జాతులు, అనేక రకాల ప్రజలు ప్రతి ఒక్కరి ఉచ్ఛరణ వేరుగా ఉంటుందని సరైన ఉచ్ఛరణ వచ్చిన వారు కూడ గమనించాలి. కావున ప్రతి ఒక్కరు అరబ్బి పదాలను స్పష్టంగా ఉచ్ఛరిచలేరు.

హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహు తాలా అనుహు ప్రస్థావించిన అంశాలనే మరికొన్నింటిని తెలిపెదను:వారు (ర.జి) ముసల్మానుల పరిస్థితిని ఉదహరిస్తు ఒక చోట ఇట్లు తెలిపినారు. ఒకానొక భయస్తుడు ఉండెవాడు , వాడు తనకు తాను గొప్ప ధైర్యవంతునిగా భావించేవాడు. పూర్వ కాలంలో శౌర్యవంతులు, వీరులు తమ అభిరుచి, అలవాటు ప్రకారం పచ్చబొట్టు పొడిపించుకొనేవారు. (ఇక్కడ (యూరప్) లోను టాటూ వేయించుకొను సాంప్రదాయం కలదు) వాడు కూడ పచ్చ పొడిచె వాని వద్దకు వెళ్ళినాడు. పచ్చ పొడిచె వాడు ఏమి వేయించుకుటావని అడిగినాడు. పులి బొమ్మ వేయించుకుంటానని చెప్పినాడు. పులిని చెక్కుటకు శరీరం పై సూదితోపొడవ వలసి వస్తుంది, సూది పొడిచినప్పుడు నొప్పికూడ కలుగుతుంది. వాస్తవానికి తాను ధైర్యవంతుడు కాకుండెను. ఏమిచేస్తున్నావని అడిగినాడు. పులిని చెక్కుతున్నానని చెప్పినాడు. ఏ భాగాన్ని చెక్కుతున్నావని అడిగినాడు. పులి తోక చెక్కుతున్నానని చెప్పినాడు. ఆ వ్యక్తి పులికి తోక లేకపోతె పులి అవదా? అని అడిగినాడు. చెక్కేవాడు పులి అవుతుందని అన్నాడు. అయితే తోకను వదిలి మిగతా పని చూడమని అన్నాడు. వాడు మళ్ళీ సూది పొడవగానే ఇప్పుడేమి చేసున్నావని అడిగినాడు. కుడి భుజం చెక్కుతున్నానని అతను తెలిపినాడు. పులి పోటీపడ్డప్పుడు, పోరాడినప్పుడు కుడి భుజం విరిగి పోయినచో పులి కాదా? అని అన్నాడు. ఆ వ్యక్తి పులి అవుతుందని అన్నాడు. అయితే దానిని వదిలి ముందుకు సాగమన్నాడు. మరియు ఎడమ భుజం చెక్కుతుండగాను ఇలాగే అన్నాడు. మరియు కాళ్లు చెక్కుతుడగాను ఇలాగే అన్నాడు. ఇలా చివరికి పచ్చ బొట్టు వేయువాడు ఆగిపోయినాడు. తాను ధైర్యవంతుడనని పచ్చ వేయిచుకొనుటకు వెళ్ళినవాడు ఏమైంది ఎందుకు ఆగిపోయావని అడిగినాడు. వాడు ఇలా అన్నాడు 'వేయుటకు ఇంకా ఏమి మిగిలింది' నేను ఏం చేయాలి? అన్నాడు. ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహు తాలా అనుహు ఇలా అంటున్నారు. ఇస్లాంతోను నేడు ఈవిధంగానే వ్యవహరిస్తున్నారు. ముసల్మానుల, నాయకుల పని కూడ ఇలాగే ఉంది. నినాదాలు చాలానే చేస్తారు కాని ఆచరణ లేదు. వారి ఉపదేశాలకు ఇస్లాం బోధనలకు ఎలాటి సంబంధం ఉండదు. ఇది వదిలెయ్యండి, అది వదిలెయ్యండి అని తమకై ప్రతి విషయాన్ని వదిలింపచేస్తున్నారు.

ఇందుకు సంబంధిచి మరో ఉదాహరణను ఇట్లు పేర్కొన్నారు: మా నానా జాన్ (అమ్మగారి తండ్రి) హజ్రత్ మీర్ నాసిర్ నవాబ్ సాహెబ్ తెలుపుతుండెవారు: బాల్యంలో నేను కొంత ఆకతాయిగా ఉండె వాణ్ణి వీరు ఢిల్లీ వాస్తవ్యులు, మీర్ దర్ద్ గారి మనుమలు అక్కడ మామిడి పళ్ళు ఉండేవి. వారు ఇలా తెలుపుతుండె వారు. మా తల్లి,తండ్రి మరియు అన్నా,చెళ్ళెల్లు వేసవి కాలంలో ఉదయాన్నే మామిడి పళ్ళు తినేవాళ్ళము. అయితే నేను కొన్ని తీయని మామిడి పళ్ళను పుల్లగా ఉన్నాయని' దాచుకునేవాణ్ణి మరియు మిగిలిన వాటిని వారితో పాటు తినేవాణ్ణి. ఇలా ఆ మామిడి పళన్ని అయిపోగానే నాకు ఇంకా సరిపోలేదని, ఈ పుల్లని మామిడి పళ్ళనే తింటాను అని దాచుకున్న మామిడి పళ్ళను తినేవాణ్ణి. ఒక రోజు మా సోదరుడు తనకు కూడ సరిపోలేదని, నేను కూడ ఆపుల్లని పళ్ళనే తింటాను అన్నాడు. నేను ఆయనను వారించుటకు ఎంత ప్రయత్నించిన వినలేదు. చివరికి వారు మామిడి పళ్ళను తిని ఇవి తీయగానే ఉన్నాయె నీవు అనవసరంగా పుల్లగా ఉన్నాయి అనేవాడివి. ఏ విధగానైతే తీయని పళ్ళను వేరు చేసుకుని, మిగిలిన వాటిని అందరితో కలిసి తిన్న తర్వాత తాను దాచుకున్న వాటిని తినేవారో' నేటి ముసల్మానుల పరిస్థతి కూడ ఇలాగే కలదని హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ ఇలా తెలిపిరి. ఇస్లాం ధర్మశాసనాన్ని అమలు చేయాలంటున్న వారి పరిస్థితె ఇలా ఉన్నచో ఇస్లాం గురించి ఏమితెలియని వారి పరిస్థితి ఎలా ఉంటుంది? ఇస్లాం ధర్మ శాసనాన్ని అమలు చేయువారు కూడ మోసముతో వ్యవహరిస్తూ, తమకొరకు ఒక దానిని ఇతరుల కొరకు మరొక దానిని సూచిస్తున్నారు.హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ ఇలా అన్నారు: ఇస్లాం గురించి తెలియని వారు ఎముకలు, బోటీ దేనిని మిగలనీయటంలేదు. (సేకరణ: అల్ ఫజల్ 11 అక్టోబరు 1961, పుట3,సంపుటి 15/50 నెం 235)

తప్పైన ఇలాగే ప్రతిది తింటుంటారు. నేటి పండితులు(ఉలమా)లు ఇలాగే దోచుకుంటున్నారు. ఇదే ప్రతి చోట కనిపిస్తున్నది. నేడు ఇదే ఇస్లాంకు నష్టం కలిగిస్తున్నది. వీరి వల్లే ఇస్లాం పేరుతో ఇతరులు కూడ దోచుకుంటున్నారు. మరియు ఈ ఉలమాల వల్లనే ఉగ్రవాద సంస్థలు ఏర్పడి హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారు. అల్లాహ్‌తాలా ముసల్మానులపై దయచుపుగాక!

ఏ విధంగా మనలో మార్పు తీసుకువస్తు, విశ్వాసాన్ని అభివృద్ధి పర్చుకుని అల్లాహ్‌తాలాతో ఎలా సంబంధం ఏర్పర్చుకోవాలో ఉపదేశిస్తు హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహు తాలా అనుహు ఒక చోట ఇట్లు తెలిపినారు: మీరు దైవభీతి, పవిత్రతను తమలో పెంపొందించుకుని, దుఆలు చేయుట మరియు అల్లాహ్ తాలా స్మరణ అలవర్చుకున్నచో మరియు తహజ్జుద్, దరూద్ షరీఫ్ పంపుట కొనసాగించినచో అల్లాహ్‌తాలా మీకు కూడ సత్య స్వప్నాలను, కలలను చూపి, మిమ్ము కూడ తన వాణితోను, సంభాషణతోను సత్కరించును. ఒక మనిషి స్వయంగా చుసిన చమత్కారమే సజీవమైనదగును. హజ్రత్ ఇబ్రాహీమ్ (అ.స), హజ్రత్ మూసా (అ.స), హజ్రత్ ఈసా (అ.స) వారల చమత్కారములన్నీ నిస్సందేహంగా గొప్పవే. ఒక మనిషి తాను స్వయంగా చుసిన చమత్కారమే తనకై గొప్పది అవుతుంది. చమత్కారము చూడాలన్నచో అల్లాహ్‌తాలాతో సంబంధం ఏర్పర్చుకొనుట అనివార్యము.

విశ్వాసములో అభివృద్ధి, స్వీయ చిప్పాదర్శణ ఉదహరిస్తు హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహు తాలా అనుహు ఇలా తెల్పిరి: హజ్రత్ సాహెబ్జాదహ్ అబ్దుల్ లతీఫ్ షహీద్ సాహెబ్‌ను గూర్చి ప్రస్థావిస్తు ఇట్లు తెల్పినారు. సాహెబ్జాదహ్ అబ్దుల్ లతీఫ్ షహీద్‌నే చూడండి. వీరు అహ్మదియులై, కొంత కాలం ఖాదియాన్‌లో గడిపి కాబూల్ తిరిగి వెళ్ళగా అక్కడి గవర్నర్ వారిని పిలిచి పశ్చాత్తాప పడమని అంటాడు. 'నేనెలా పశ్చాత్తాప పడగలను? నేను ఖాదియాన్ నుండి బయలుదేరగానే కలలో నాకు సంకెళ్ళు పడుటను చూసినాను' అని అన్నారు. ఈ మార్గంలో నీవు సంకెళ్ళు వేసుకోవలసి వస్తుందని అల్లాహ్‌తాలా తెలిపిన పిదప వీటిని విడిపించుకొనుటకు ఎలా ప్రయత్నించగలను ? నా ప్రభు వాక్కు పూర్తి చేయుటకై ఇవి నాచేతులకు ఉండవలసిందే' అన్నారు. వారికి ఈవిశ్వాసము, నమ్మకము ఎలా కలిగిందనగా! దీనినే స్వయంగా కలలో చూచినారు. ఎంతటి అల్ప జ్ఞానియైన సత్య స్వప్నము చూచి, భయపడి వ్యక్తపర్చుకున్నచో వేరు కాని తన అసత్య స్వప్నం పై కూడ ఇంతకు మించి విశ్వాసం ఉంటుంది. (సేకరణ:అల్ ఫజల్ 22 జులై 1951, పుట 5/45,సంపుటి 15 నెం 169)

అల్లాహ్‌తాలా పై మానవునికి ధృఢ విశ్వాసం, సంబంధం ఉన్నచో ప్రాపంచ పరులకు భయపడడు.

వారు (ర.జి) ఇందుకు మరో ఉదాహరణనిస్తు ఇట్లు తెల్పినారు. లూధియానా వాసులు హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ సహెబ్ గొప్ప భక్తులు, పవిత్రులు. ఒక సారి జమ్ము మహరాజు వారిని జమ్మువచ్చి తన కై దుఆ చేయవలసిందిగా ఆహ్వానించినారు. కాని సూఫీగారు తిరస్కరిచిరి. దుఆ చేయించుకోవాలంటే మీరు నావద్దకే రండి నేను మీ వద్దకు ఎందుకురావాలి' అని అన్నారు. (సేకరణ: అల్ ఫజల్ 27-30 మార్చి 1928, పుట 9,సంపుటి 15 నెం 70-77)

అల్లాహ్‌తాలాతో ధృఢ సంబంధమున్నచో మానవుడు ఎంత గొప్పవారికైన భయపడడు.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ గారి (ప్రకటణకు) ముందు ప్రజలు వారిని ఎంతగా అభిమానించేవారో, ప్రకటణ తర్వాత పరిస్థితులు ఎలా మారిపోయాయో ప్రస్థావిస్తు హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహు తాలా అనుహు ఒక చోట ఇట్లు తెలిపినారు: "బరాహీనే అహ్మదియ పుస్తక ప్రాచుర్యం వల్ల వారిని లక్షల మంది అభిమానించే

వారని మనం భావించవచ్చు. మరియు ప్రకటణకు ముందే లూధియానా వాసులు హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ గారి విజ్ఞాపణ కూడ కలదు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ గారి (ప్రకటణకు) ముందే వారిట్లు వేడుకున్నారు. (ఈ పద్యాన్ని ఇంతకు ముందు కూడ అనేక మార్లు విన్నాము)

**"హమ్ మరీజోంకి హై తమ్హీ పె నజర్ , తుమ్ మసీహాబనో ఖుదా కెలిఏ"**

అనగా: మా వంటి (ఆధ్యాత్మిక) అనారోగ్యుల ధృష్టి నీపైనే కలదు. ఖుదా కైనీవే మసీహ్ అగుము.

ఈయన ఒక దూరధృష్టి గల వలీఉల్లాహ్ అయినందున హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ప్రకటణ చేయకున్నను తన దూరధృష్టితో వీరే మసీహ్ మౌఊద్ అని గ్రహించినారు. కాని ఇంతటి దూర ధృష్టిలేని వారు కూడ ఇస్లాం దీనస్థితికి వీరే పరిష్కారం అని భావించేవారు కాని వారి అలైహిస్సలామ్‌కు ఇస్లాం విజయనందించు ఆయుధాన్ని, మునల్మానుల జీవామృతము వారికి ఇవగానే మద్దతుదారులందరు తీవ్ర వ్యతిరేకులైనారు. మరియు తాము ఎవరినైతే బంగారం అని భావించామో వారే మట్టికుండ అయినారన్ని నిందించి, ఒకేసారి లక్షలమంది అవమానించినారు. మరియు వారు బైఅత్ తీసుకున్న రోజు 40 మంది మాత్రమే బైఅత్ చేసినారు.

హజ్రత్ ముస్లేహ్ మౌఊద్(ర.జి) తెలుపుతున్నారు: ఇస్లాం సేవ ఈవ్యక్తితోనే సాధ్యమని గొప్ప.గొప్ప పండితులు అనేవారు, ప్రజలను వారివద్దకు పంపెవారు. బరాహీనే అహ్మదియ్యా పుస్తకం వెలువడగానే మొల్వీ సనాఉల్లాహ్ వంటి గొప్ప పండితుడు సైతం మిర్జా సాహెబ్ దర్శణానికై ఖాదయాన్ నడిచి వచ్చారు. మరియు తన జీవిత చివరి కాలాంన్నంతా తీవ్ర వ్యతిరేకతలోనే గడిపిన మొల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ కూడ ఇస్లాం గత 1300 సంవత్సరాల కాలంలో ఎవరు ఇటువంటి సేవ చేయలేదని పేర్కొన్నారు. (సేకరణ:అజ్ అల్ ఫజల్ 15 మార్చి 1934, పుట 6,సంపుటి 21 నెం 110) ఇదే విషయాన్ని నేడు కూడ కొన్ని ఇస్లామీ ఛానెల్స్ చర్చిస్తు అప్పుడు సేవ చేసినాడు కాని తర్వాత (నఉజుబిల్లాహ్) మార్గ భ్రష్టులైనారు అంటారు. కాని వీరే ఆధ్యాత్మిక అంధులైనందు వల్ల. అల్లాహ్‌తాలా ఎవరినైతె బంగారంగా చేసినాడో వారినే మట్టికుండ అంటున్నారు. వీరు అల్లాహ్‌తాలా అద్భుత కార్యాలవైపు చూచుటకు బదులు తమ ఆత్మల అంధకారంలో మునిగి ఉన్నారు. ఈ విధంగా అల్పజ్ఞాన ముస్లీములను తప్పదారి పట్టిస్తున్నారు. అల్లాహ్‌తాలా వీరికి వివేకాన్ని ప్రసిదించుగాక!

హజ్రత్ ముస్లేహ్ మౌఊద్(ర.జి) 1931సం॥ అభిప్రాయ సేకరణ సందర్భంలో లుధియాన బైఅత్ గృహ ప్రస్థావన రాగా అక్కడి ప్రతినిధులతో ఇలా అన్నారు. నా దృష్టిలో ఇది చాలా ముఖ్యమైన అంశము. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ దీనినే ప్రత్యేకంగా ప్రస్థావిస్తు దజ్జాల్ సంహరణ భవిష్యవాణి గల 'బాబె లుద్దా' (శత్రువులు లేదా దజ్జాల్ సంహరణ ప్రదేశము) గా లుధియానాను అభివర్ణించినారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ఖాదియాన్ నుండి బైఅత్ స్వీకరించుటకు వెళ్ళిన ప్రదేశము పట్ల జమాత్ సభ్యులకు ప్రత్యేక శ్రద్ధ ఉండాలి. గౌ॥ మొదటి ఖలీఫా (ర.జి), వారిని బైఅత్ తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేయగా ఇక్కడ బైఅత్ తీసుకోలేమని తెలిపిరి (ఖాదియాన్ లో బైఅత్ తీసుకోలేము). లుధియానాలో బైఅత్ తీసుకున్నారు. లుధియానా వాసులు కీ॥శే॥ సూఫి అహ్మద్ జాన్ గారు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ప్రకటణకు ముందే మరణించినప్పటికి అల్లాహ్‌తాలా వారికి (మసిహ్ మౌఊద్ అ. స)ను విశ్వసించే భాగ్యాన్ని ప్రసాదించినాడు. వారు తన మరణ సమయంలో తమ కుటుంబాన్ని ప్రోగుచేసి మిర్జా సాహెబ్ గారు మసిహ్ ప్రకటణ చేస్తారు మీరందరు విశ్వసించాలని తెల్పినారు. వారి మాట ప్రకారం కుటుంబమంతా విశ్వసించారు. వీరి ఇరువురు కుమారులు పీర్ మన్జూర్ అహ్మద్ సాహెబ్, పీర్ ఇఫ్తిఖార్ అహ్మద్. మరియు గౌ॥ మొదటి ఖలీఫ (ర.జి) గారి సతీమణి, వారి కూతురు విశ్వాసించిరి. మరల హజ్రత్ ముస్లేహ్ మౌఊద్(ర.జి) గారు: ప్రత్యేకంగా ఈ ప్రదేశపు చిత్రమును వేయించి బైఅత్ ప్రదేశాన్ని గుర్తించి అక్కడ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేసి ఆ సందర్భంలో సభ నిర్వహించాలి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ అక్కడ 40మందితో బైఅత్ తీసుకున్నవారందరి పేర్లు రాయాలి అని ఆదేశించిరి.

(రిపోర్ట్ మజ్లిస్ ముషావిరత్ -1931-పుట-106-107)

అల్లాహ్‌తాలా దయవల్ల బైఅత్ గృహము జమాత్ స్వంతమైంది. దీనిని జమాత్ ఎలా అమలు చేసింది, చేస్తున్నది? అక్కడ ఏమి జరుగుతున్నదో నా వద్ద సమాచారము లేదు. అయితే అక్కడ ఒక స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయు ప్రయత్నం జరుగుతున్నది.

లుధియానా, ముస్లేహ్ మౌఊద్ భవిష్యవాణిని ప్రస్థావిస్తు హజ్రత్ ముస్లేహ్ మౌఊద్(ర.జి) ఒక చోట ఇలా పేర్కొన్నారు: హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం వద్దకు స్వప్నంలో స్వర్గపు ద్రాక్ష పండ్ల గుచ్ఛము తీసుకువచ్చి ఇది అబుజహల్‌ది అని తెలిపినారు. అనగా ఆయన కుమారుడు అక్రమకు స్వర్గం లభిస్తుంది. అలాగే జరిగింది. అల్లాహ్ తాలా అబుజహల్ కుమారున్ని పుణ్యాత్ముణ్ణి చేసినాడు. ఆయన గొప్ప త్యాగాలు చేసినాడు. వాటిలో ఒక గాధ ఇలా ఉంది. ఒక యుద్ధంలో ముసల్మానులు తీవ్ర ఇబ్బందులలో ఉండగా, మరోవైపు క్రైస్తవ విల్లుకారులు చాటుగా ఉంటు ముసల్మానుల కళ్ళలో బాణాలు వేస్తుండురి. ఇటు సహబా రజియల్లాహు అనుహుం వీరమరణం పొందుతున్నారు. (అబుజహల్ కుమారుడు) అక్రమ ఇది నేను చూడలేకపోతున్నాను అన్నాడు. శత్రువులపై దాడి చేయుటకు అనుమతి ఇవ్వాల్సిందిగా తన సైన్యాధికారిని విజ్ఞప్తి చేసినాడు. మరియు 60 మంది వీరులను వెంటపెట్టుకుని శత్రుసైన్య కేంద్రంపై దాడి చేసినాడు. ఈ దాడి వల్ల (శత్రు సైన్య)కమాండర్ ప్రాణ రక్షణ కై పారిపోయినాడు. ఇలా శత్రుసైన్యంలో గందరగోలం ఏర్పడడంతో, వారు చాలా విరోచితంగా పోరాడినారు. ఇస్లాం సైన్యాలు చేరుకునే వరకు వీరందరు అమరులైనారు లేదా తీవ్రంగా గాయపడ్డారు. ఒక అధికారి గాయపడ్డవారికి నీరు త్రాగించుటకై అక్రమా వద్దకు వెళ్ళగా, వారు హజ్రత్ సహీల్ బిన్ ఉమర్‌కు దాహంగా ఉందని గ్రహి ంచి, నా సొదరుడు దాహంతో ఉండగా తాను నీళ్ళు త్రాగలేనని ముందు సహీల్ కు నీరు త్రాగించు తర్వాత నేను త్రాగుతానని ఆ అధికారితో అన్నారు. ఆ అధికారి సహీల్ కు నీరు త్రాగించుటకు ముందుకు వెళ్ళగా ఆయనకు దగ్గరలోనే హరిస్ బిన్ హాష్షామ్ గాయపడి ఉన్నారు. నాకంటె ముందు హరిస్‌కు నీరు త్రాగించమని సహీల్ అన్నారు. వారు హరిస్ వద్దకు వెళ్ళగా వారు మరణించి యున్నారు. ఆయన తిరిగి సహీల్ వద్దకురాగా ఆయన మరణించినారు. చివరకు అక్రమా వద్దకు వచ్చేసరికి వారు కూడ మరణించినారు (ఈయనే అబుజహల్ కుమారుడు). కావున ఏవ్యక్తైన దుర్మార్గుడు, అధర్ముడు, అసత్యవంతుడైతే వారి కుమారుడు అలాగే అవుతారని చెప్పలేము. అల్లాహ్‌తాలా వాక్కులలో సత్యాన్ని స్పష్టంచేయు అనేక సంకేతాలు ఉంటాయి. సంకేతాలు లేనివాటిని విశ్వసించలేము. అల్లాహ్‌తాలా భవిష్యవాణి ఎలా పూర్తి అవుతుందనేదే ముఖ్యము. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం స్వప్నంలో అబుజహల్ స్వర్గంలో ఉండుట, తాను ఆయనకు ద్రాక్షపండ్ల గుచ్ఛము ఇచ్చుటను చూచి ఇది ఎలా సాధ్యమని కలత చెందారు. ఆయన కుమారుడు ఇస్లాం స్వీకరిచి అధ్భుత త్యాగాలు చేయును అన్నదే దీని భావము.

హజ్రత్ ముస్లేహ్ మౌఊద్(ర.జి) ఇలా పేర్కొన్నారు: హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ గారి ఈ భవిష్యవాణిలోను (ముస్లేహ్ మౌఊద్) మిగతా భవిష్యవాణులవలే అనేక నిదర్శనాలు కలవు. ఖాదియాన్ వాసులే వారిని సరిగ్గా ఎరుగని సమయంలో ఈ భవిష్యవాణి చేసినారు. ఖాదియాన్‌లోని పెద్దలు అనేవారు తాము మిర్జా గులాం ముర్తాజాకు ఒకే కొడుకు గులాం ఖాదిర్ అనుకునెవారము, మేము ఇతణ్ణి ఎరుగము. స్వీయగ్రామ వాసులే ఎరుగని ఒక అనామక వ్యక్తి అల్లాహ్‌తాలా తనకు సంతానాన్ని ప్రసాధించునని, సజీవంగాను ఉండునని, వారిలో ఒక కుమారుడు ప్రపంచ ఖ్యాతిని గడించునని, ఆయన ద్వారా వారి ప్రచారం ప్రపంచమంతా వ్యాపించునని ఎవరు చెప్పగలరు?

(2వ పేజి తరువాత చదువుము)

వచ్చేసరికి సమాచారం ఇచ్చిన వారు వ్యక్తి వ్యతిరేకుడు కావున సరదా చేస్తున్నాడో, లేదా ఆట పట్టిస్తున్నాడో నని అతనిని మందలించడం ప్రారంభించాను. అక్కడే నిలబడి నీవు అబద్ధం చెబుతున్నావు, నీవు ఆట పట్టిస్తున్నావు అని తిట్టడం మొదలు పెట్టాను, కొంత సమయం తదుపరి బహుశా వచ్చిన రావచ్చును అనే ఆలోచన రాగానే మరల స్టేషన్ వైపు పరుగుతీశాను, మరల మాకు అంతటి భాగ్యామా? అని ఆ వ్యక్తిని కోపగించుకుంటు నిలుచున్నాను. అందుకు ఆ వ్యక్తి నన్ను తిట్టకండి కావలసినచో నేను కూడ మీ వెంటనే వస్తాను పదండి అంటు ముందుకు సాగినాడు. మొత్తంనకు నేను కొంత సమయం పరుగెత్తేవాడిని. మరికొంత సమయం నిలబడి ఉండేవాడిని. ఆ విధంగానే నేను కొద్ది దూరం ముందుకు వెళ్ళగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు రావడానిని గమనించాను, ఈ పిచ్చితనమే అభిమానమునకు చిహ్నాము మరియు వారి ప్రియమైన ఆ మహానుభావుడి ఆలోచన రాగానే అంతటి మహానుభావుడు మా వద్దకు ఎలా వచ్చును అనే ఆలోచన కల్గుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు పరమపదించిన పిదప ఒకసారి మున్షి అరోడేఖాన్ గారు ఖాదియాన్ వచ్చిరి. ఆ సమయంలో నన్ను కలుసుకోవాలని ఉన్నదని, అందుకు అనుమతించవలెనని సందేశం పంపిరి. నేను వారిని కలవడం కొరకు బయటికి రాగానే వారి చేతిలోని రెండు, మూడు అష్రఫియా (నాటి రూపాయలు) లను అమ్మాజాన్ గారికి ఇవ్వండి అంటునాకు ఇచ్చెను. వారు ఆ సమయంలో అమ్మాజాన్ అని పిలిచారో లేదా అమ్మీజాన్ అని పిలిచారో నాకు సరిగా గుర్తుకులేదు. మొత్తమునకు అమ్మా అనే అర్థమునిచ్చె పదమును మాత్రము తప్పకుండ వాడినారు, ఆ తరువాత వారు రోదించసాగిరి. ఎక్కి ఎక్కి ఏడ్చుచూ తన శరీరమంతయు వణుకు విధముగా ఆవేదనతో రోదించసాగిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జ్ఞాపకం వారిని రోదించుచున్నదని మొదట భావించిన నేను వారి రోధన విధానం పరిశీలించగా మరో విషయం వారిని భాదించుచున్నదని అర్థం చేసుకున్నాను, మొత్తమునకు వారు అర గంట వరకు రోదించసాగిరి. కారణం ఏమిటో తెలుసుకొనుటకు నేను ప్రయత్నాంచినప్పటికి. వారి ఆవేధన వలన సమాధానం చెప్పలేకపోయిరి. చివరికి వారు స్థిమితులైన తదుపరి వారు ఇలా సమాధానం తెల్పిరి. నేను బైఅత్ చేసిన సమయంలో నా జీతం 7 రూపాయలు, ఆ జీతంలో నుండి అన్ని ఖర్చులను వెల్లబుచ్చుకొని నేనే స్వయంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ కాళి నడకన ఖాదియాన్‌కు చేరుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని కలుసుకోవాలని ఆ జీతంలోనుండి కొద్ది కొద్దిగా దాచుకునే వాడిని. కొంత కాలనికి నా జీతం పెరిగినది. దాని వలన ఖాదియాన్‌కు వెళ్ళినాక హుజూర్ గారికి కొంత ధనాన్ని బహుమానంగా ఇవ్వవలననే కోరిక నాలో పెరిగినది. ఆ కోరిక చివరికి హుజూర్ గారికి బంగారమును బహుమానంగా ఇవ్వవలననే విధముగా మారినది. అందుకొరకే మరికొంత ధనాన్ని సమాకూర్చుదం ప్రారంభించాను. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను చూసి చాలా కాలమైనదని భయం కల్గినందున బంగారం కొరకు డబ్బులు ప్రోగుచేయుటను నిలిపి ఇప్పటివరకు ప్రోగుచేసిన డబ్బును హజ్రత్ మసీహ్ మౌవూద్ గారికి అందించవలెననే తపనతో ఖాదియాన్ చేరుకున్నాను, ఇంతకాలం నేను కేవలం ఈ ముడు ఫౌండులనే జమ చేసాను. నేనే స్వయంగా హుజూర్ గారి సన్నిదికి చేరుకొని వారికి బహుకరించాలి అని నిర్ణయించుకున్నాను కాని ఇంతలోనే వారు పరమపదించారు. (హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి) ఈ విధంగా మున్షిగారి 30 సం॥ జీవితం కోరికతోనే గడిచిపోయినది. వారి కోరికను నెరవేర్చుకోవడం కొరకు వారు కష్టపడిరి. కాని వారి కోరిక నేరవేరే సమయం నాటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు పరమపదించిరి.

(సేకరణ ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 14, పుట 178-180)

ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరుల స్వచ్ఛమైన అభిమానం, త్యాగ స్ఫూర్తి, విధేయత, అరబ్బి భాషలో కొన్నిపధాలు వాటి ప్రత్యేకతను చాటిచెబుతాయి, కాని అరబ్బియేతర భాషలోని పధాలు వాటి అర్థంను సమానంగా చెల్లించలేవు. ఒక సారి ఒక అరబ్బుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో సంభాషించుచున్న సంధర్భములో మీరు అరబి పధాలను సరిగా ఉచ్చరించడం లేదని ఆరోపించన విషయంను హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) ఇలా వివరించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమావేశంలో ఒక వ్యక్తి పాల్గోనేను. హుజూర్ ఆ వ్యక్తికి ప్రచారం చేస్తు ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా ఉన్నదని పంజాబి ఉచ్చరణ విధముగా ఉచ్చరించి. వాస్తవానికి 'ఖాఫ్' అనే పధంను మనము సరిగా ఉచ్చరించలేము, అంతేగాక సాధారణముగా ప్రజలు 'కురాన్' అని అంటూ ఉంటారు ఉచ్చారకులవలే (ఖారిలవలె) 'ఖాఫ్' అనే అక్షరమును గొంతునుండి ఉచ్చరించలేరు. కొన్ని సందర్భాలలో ' ఖాఫ్' మరియ 'కాఫ్' అక్షరాల మధ్య కలయిక ఉచ్చరణను ఉచ్చరించడం జరుగుతుంది. అందువలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కూడ సాధారణముగానే 'ఖుర్‌ఆన్' పధమును ఉచ్చరించిరి. దీనిపై ఆ వ్యక్తి అవతారుడినని పెద్దగా గొప్పలు చెప్పుకుంటావు, సరిగా "ఖుర్‌ఆన్" అనే పధము ఉచ్చరించడంలేదు, ఖుర్‌ఆన్ ను ఏ విధముగా విశదీకరించుతావు అని ప్రశ్నించాడు. ఎప్పుడైతే ఆ వ్యక్తి ఆ మాటను పూర్తి చేసినదో అప్పుడే ఆ సమావేశంలో కూర్చోనియున్న క్రీ॥శే॥హజ్రత్ అబ్దుల్‌లతీఫ్ అమరులు గారు ఆ వ్యక్తికి ఒక్కటి ఇచ్చుటకు తనచేతిని లేసెను. కాని హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారు వెంటనే వారి ఒకచేతిని పట్టుకొని వారించగా. మరో వైపు కూర్చొని యున్న క్రీ॥శే॥ హజ్రత్ మౌల్వి అబ్దుల్‌కరీం గారు మౌల్వి గారి రెండవచేతిని పట్టుకొనిరి. ఆ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ వ్యక్తికి మరల ప్రచారం చేయసాగిరి. తదనంతరం హజ్రత్ మసీహ్ మౌవూద్ రాజపుత్రులు హజ్రత్ అబ్దుల్‌లతీఫ్ గారికి ఇలా నచ్చజెప్పిరి. అరబ్బుల వద్ద ఉన్న ఆయుధం అరభి భాష పైగల పట్టు మాత్రమే, అలాంటప్పుడు వారు దానితో గాక మరే ఆయుధంతో పని చేప్పట్టెదరు. ఒకవేళ మీరు కూడ వారితో ఆధారాలు, సంజ్ఞలు, వంటి వాటితో చర్చించదలచినచో అప్పుడు అల్లాహ్‌తాలాకు నన్ను పంపవలసిన అవసరం ఏమిటి? అతను నన్ను పంపడాన్ని గమనించినచో ప్రజలవద్ద ఆధారాలు లేవను విషయం తేటతెల్లమగును. వారి వద్ద ఈ పనికమాలిన ఆయుధాలు తప్ప మరేమిలేవు. వారు ఆ ఆయుధాలను కూడ ఉపయోగించ కూడదని ఆశిస్తున్నారా? అని హుజూర్ గారు రాజపుత్రులైన హజ్రత్ అబ్దుల్ లతీఫ్ గారికి నచ్చజెప్పిరి. (అల్ ఫజల్ 9 మార్చి 1938 పుట: 7, సంచిక 55, సంపుట 26)

మరోచోట "జ్వాద్" అక్షరపు ఉచ్చరణను గూర్చి గలదు, దీనిని కూడ హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారే తెల్పిరి. వేరోక చోటై ఉండవచ్చును లేదా ఒకే సందర్భములో "ఖాఫ్" మరియు ''జ్వాద్'' అక్షరముల ఉచ్చరణను గూర్చి ఆ వ్యక్తి అభ్యంతరం వ్యక్తి పరచవచ్చును, ఎందుకనగా ఇరు సందర్భములను గూర్చిన ఆధారాలు సుమారుగా ఒకే

## ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు
SUFI AHMAD Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

విధముగా గలవు, హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) "జ్వాద్" అక్షరపు ఉచ్చరణని విషయంలోను తెల్పుచు స్వయంగా ఇలా వ్రాసిరి: అరబ్బులు "జ్వాద్" అక్షరపు ఉచ్చరణను ప్రపంచములో మావలె మరెవరు ఉచ్చరించరని గొప్పగా చెప్పుకుంటారు. ఆ విషయం వారికి తెలిసినప్పుడు మరి అభ్యంతారాన్ని ఎందుకు వ్యక్తపరుస్తుంటారో? తెలియదు.

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి. పంజాబీలలో అందరి కన్న మిన్నగా "ఖాఫ్" అక్షరపు ఉచ్చరణను నేనే ఉచ్చరిస్తాను అని అనుకుంటున్నాను. అయినప్పటికి నా ఉచ్చరణ కూడ సరిగా లేదు. (అజ్ ఫజల్ 11, అక్టోబర్ 1961, పుట 3, సంచక 235, సంపుటి 50/15)

నేను ఈ రెండింటి వాస్తవాలను ఎందుకు తెలిసినానగా "ఖాఫ్" మరియు "జ్వాద్" రెండు అక్షరముల సంఘటనాలు ఒకేలా ఉన్నాయి, సాధరణంగా "జ్వాద్" సంఘటన గూర్చి జమాఅత్ సభ్యులకు తెలియును. అందుకే అనేకులు అది "ఖాఫ్" అక్షర సంఘటణ కాదు. "జ్వాద్" అక్షర సంఘటణ అని నాకు ఉత్తరములు వ్రాస్తుంటారు. అందువలనే ముందుగా నేను విశదీకరించినాను, ఎందుకనగా ఉత్తరముల సంఖ్య పెరుగును, అసలు ఉత్తర వ్యవహారములు చూసు వారిపై ముందు నుండే పని భారం ఎక్కువ గలదు,

మరల హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సహనంను గూర్చిన సంఘటణలు తెల్పుచు హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఇలా ప్రసంగించిరి:- అహ్మదీయ్య వ్యతరేకులు రక్తం ఉరకలేసు విధముగా అతి ధారుణమైన పధాలను ఉపయోగిస్తు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి లేఖలు వ్రాసేవారు. హుజూర్ గారు ఆ లేఖలన్నింటని సహనంతో చదువేవారు. వాటిని దాచి పెట్టెవారు, అలాంటి లేఖలు ఎంత ఎక్కువ సంఖ్యలో వచ్చేవనగా నేడు నాకు కూడ అంతటి సంఖ్యలో లేఖలు రావడంలేదు. సంవత్సరము మొత్తంలో నాకు 5, లేదా 6 లేఖలు వస్తూ ఉంటాయి. కాన అవియో గాక కొన్ని టికెట్ లేని లేఖలు కూడ వస్తుంటాయి. వాటిని తిరిగి పంపించడం జరుగుతుంది. కాని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహివస్సలాం గారికి ప్రతి వారం తిట్లతో కూడినవి, దుర్భాష పధజాలంతో కూడిన 2,3 లేఖలు తప్పకుండ వచ్చేవి. ఒకసారి అనుకోకుండ ఆ లేఖలలో ఒకటి, రెండు లేఖలు చదివినాను, మొదటి లేఖ పూర్తి చేసి రెండవ లేఖ సగం వరకు చదువగానే నా రక్తం మసలిపోయినది. ఇంతలోనే హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నా వద్దకు పరుగెత్తుకొచ్చి, నా చేతిలో నుండి ఆ లేఖలు, ఆ లేఖలు సంచిని తీసుకొనిరి. అంతేగాకా ఇకపై ఎనాడు కూడ ఈ లేఖలు చదువ కూడదని ఆదేశించిరి. అలాంటి లేఖల సంచులు ఎన్నో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వద్ద ఉండేవి. కర్ర పెట్టలో ఈ లేఖలన్నింటిని భద్రపరుచేవారు. ఎన్నో సార్లు ఆ లేఖలను తగులబెట్టిన కూడ మరల ఇంత పెద్ద మెత్తంలో ఆ లేఖలు ప్రోగు అయినవి. నా వద్ద వ్యతిరేకులు తిట్టుకుంటు వ్రాసిన లేఖలు ఎన్నో ఉన్నాయి అనిహ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ రచనలలో ఈ సంచుల గూర్చియే వ్రాయడం జరిగినది. ఆ లేఖలలో కేవలం తిట్లే గాకా ఏన్నో రకాల కల్పితాలు, అప నిందలు, అక్రమ సంబంధాల గూర్చి వ్రాస్తుంటారు. అందుకే ఇలాంటి వాటి వలన భయ భ్రాంతులు చెందినచో అది మూర్ఖత్వం అవుతుంది. ఈ విషయాలన్ని మన విశ్వాసాన్ని పటిష్ఠం చేయడానికే ఎదురవుతుంటాయి. దీనికే కోపగించుకోవలసిన, ఉద్రేకపడవలసిన అవసరం లేదు. చివరికి పాత్రలో ఏమి ఉంటుందో అదే కారుతుంది. వ్యతిరేకుల హృదయాలలో చేదు మాత్రమే ఉన్నందున వారి నుండి చేదు మాత్రమే వెలువడును. కాని మనము ఎల్లప్పుడు భక్తి, విశ్వాసంలో ఒకరిని మించి మరొకరం వృద్ధి చెందుతూ ఉండవలెను. మన సాంస్కృతిని మనము చక్క దిద్దుకొనవలెను. ఏవరైన, ఏచోటనైన మనగూర్చి ఎగతాళి చేసినచో, అట్టి వారినుండి, ఆ చోటునుండి మనవారందరు బయటికి రావలెయును. ఇదే అల్లాహ్ ఆజ్ఞా.

( సేకరణ: అల్ ఫజల్ 9 మార్చి 1938, పుట 7, సంచిక 55, సంపుటి26)

మరోచోట హ్రజత్ ముస్లిహ్ మౌవూద్(ర.అ) మరో చోట ఇలా తెల్పిరి: నిదర్శనముల కొరకు ప్రవక్తలతో అనుసందానం చేసిన వస్తువులన్నింటిలో అల్లాహ్ తాలా శుభములను కల్పించినాడు. కావున ఆ శుభములను పొందుటకు ప్రజలు తప్పనిసరిగా ప్రయత్నములు కొనసాగించ వలెయయును. ఆ శుభములు తిరస్కరించలేనివి. ఇది నిరూపించడిన వాస్తవము. అంతేగాకా ఈ విషయం హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉనికి ద్వారా వీటి ఆధారములు మనకు లభించును. బదర్ వార పత్రికలో కూడ ఈ విషయాలను ప్రచురించడం జరిగినది. ఒకసారి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దిల్లి పర్యటణకు వెళ్ళిన విషయం నాకు ఖచ్చితంగా గుర్తున్నది. అచట వారు పుణ్యాత్ముల, సత్పుర్షుల సమాదులపై దు:ఆ చేయుటకు వెళ్ళిరి. ఆ క్రమంలో హుజూర్ ఖ్వాజా భాకి బాఅల్లాహ్, హ్రజత్ ఖుతుబ్ సాహేబ్, ఖ్వాజా నిజామొద్దిన్, షా వలి ఉల్లాహ్ సాహేబ్, హ్రజత్ ఖ్వాజా మీర్ దర్ద్ సాహేబ్ మరియు నసీరోద్దిన్ చిరాఘ్ గారిసమాదులపై దు:ఆ చేసిరి. ఆ సమయంలో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తెల్పిన విషయాలన్ని ఆనాడు డైరిలో వ్రాయకున్నను ఆ విషయములన్ని నాకు అక్షర, అక్షరం గుర్తుకున్నాయి. ఆ పర్యటణలో దిల్లి వారి హృదయాలు మరిణించి నందున పరమపదించిన ఆ సత్పుర్షుల సమాదుల వద్దకు వెళ్ళి వారి కొరకు, వారి సంతానం కొరకు, మరియు దిల్లి వాసుల కొరకు వారిలో ఉత్సాహం, ఉత్తెజం ఉద్భవించుటకు మరియు వారి మార్గదర్శనం కొరకు దు:ఆ చేయుటకు నిశ్చయించుకొనిరని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తెల్పిరి. డైరిలో కేవలం మేము సమాదుల వారి కొరకు, మా కొరకు మరియు ఇతర కార్యక్రమాల కొరకు దు:ఆ చేసితిమి అని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తెల్పినట్లు ప్రచురించడమైనది.

(బదర్ 8 నవంబర్ 1905)

ఆ డైరి ద్వారా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కేవలం సత్పుర్షుల కొరకే సమాదులపై దు:ఆ చేయులెదను విషయం నిరుపితమైనది. సమాదుల వద్దకు వెళ్ళి కేవలం వారి కొరకే దు:ఆ చేయాలి అని భవించుకొనే వారందరి ఆలోచనలను కూడ ఈ డైరి ఖండించుచున్నది. ఎందుకనగా మేము సత్పుర్షుల కొరకు మరియు మా కొరకు, మరి కొన్ని ఇతర కార్యక్రమముల కొరకు, ఆపై అల్లాహ్ తాలా మా ఆశయాన్ని విజయవంతం చేయుటకై దు:ఆ చేసినట్లు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయంగా తెల్పడం జరిగినది. ఇది హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి డైరి , ఈ డైరిని బదర్ వార పత్రికలో కూడ ప్రచురించడం జరిగినది. అదే విధముగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం "తజ్కిరతుష్షహాదతైన్" పుస్తకంలో ఇలా వ్రాసిరి: ఒక కేసుకై నేను గుర్దాస్‌పూర్ వెళ్ళడానికి పూర్వమే ఈ పుస్తకం ("తజ్కిరతుష్షహాదతైన్" ) పూర్తి చేసి దీనిని నేను నా వెంట తీసుకవెళ్ళాలని నిర్ణయించుకున్నాను. కాని అంతలోనే నాకు తీవ్రమైన మెడ నొప్పి రావడం వలన అస్వస్థతకు గురైనాను. దాంతో నేను బహుశా ఈ పనిని పూర్తి చేయలేకపోవుదునని భావించుకొంటిని. అందకే వెంటనే నేను నా శ్రీమతిని

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్ 9949356387 9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

SEELIN TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 31 OCT 2019 Issue No. 44

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

( అనగా హజ్రత్ అమ్మజాన్ ) పిలిచి నేను దు:ఆ చేస్తుంటాను నీవు ఆమీన్ అనుము అని సూచించిరి. ఆపై నేను రాజపుత్రులైన మౌల్వి అబ్దుల్ లతీఫ్ సాహెబ్ గారి ఆత్మను ముందుంచు కొనుచు " దేవుడా! ఈ వ్యక్తి నీ దారిలో అమరుడైనాడు. ఇతని గౌరవార్ధం నేను ఈ పుస్తకం వ్రాయదల్చు కున్నాను. కావున నీవు నాపై దయతలచి నాకు ఆరోగ్యం ప్రసాదించుము." అని దు:ఆ చేసితిని. తదుపరి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: ఏ అస్థిత్వం చేతిలో నా ప్రాణం ఉన్నదో ఆ అస్థిత్వం పై ప్రమాణం చేసి చెబుతున్నాను: ఉదయం 6 గం॥ లకు పూర్వమే నేను ఆరోగ్యవంతుడినయినాను. మరియు అదే రోజు సగం వరకు ఆ పుస్తకంను పూర్తి చేసినాను. ( "తజ్‌కిరతుష్షహాదతైన్" రుహాని ఖజాయిన్, సంపుటి 20, పుట 74–75)

ఒకసారి ఆలోచించండి! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఒక కేసుపై గురుదాస్‌పూర్ వెళ్ళుచుండిరి. వారు కోరుకున్నచో అంతకు పూర్వమే ఆ పుస్తకం పూర్తిగా రచించేవారు, కాని వారు తీవ్రమైన అస్వస్థతకు గురైనారు. అప్పుడే వారు క్రీ॥ శే॥ లైన హజ్రత్ అబ్దుల్ లతీప్ గారి అత్మను ముందుంచుకొని " ఓ దేవుడా! నేను ఈ అమరుడి సేవలను,త్యాగాలను పరిశీలించి ఈ పుస్తకమును రచించాలని అనుకున్నాను. కావున నీవు నీ ప్రత్యేక అనుగ్రహముతో నాకు ఆరోగ్యమును ప్రసాదించుము. " అని దు:ఆ చేసిరి. అందువలనే అల్లాహ్ తాలా వారి దు:ఆ ను స్వీకరించెను. ఆ సంఘటణ ఫలితముగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆ పుస్తకంనకు ప్రధమముగా " క్రీ॥శే॥ అబ్దుల్ లతీఫ్ గారి ఒక నూతన అద్భుతం" అని నామకరణం చేయడమైనది. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ స్వయంగా ఇలాంటి దు:ఆలు ఎన్నో చేసనట్లు పుణ్యాత్ముల, సత్పుర్షుల విధానం ద్వారా నిరూపించబడిన సత్యం. కేవలం మృతులు మన కోరికలు తీర్చుతారనే ఆలోచనలను మాత్రమే ఇస్లాం ఖండిస్తుంది. ఈ విధానాన్ని ఇస్లాం పూర్తిగా నిషేదిస్తుంది. ఇలాంటి విధానాలకు ఇస్లాంలో ఏమాత్రం చోటు లేదు. కాని సత్పుర్షుల సమాదులను సందర్శించుకొన్నచో మనలో దు:ఖం కల్గుతుంది. అంతేగాకా అల్లాహ్ తాలా వారితో మరియు ప్రవక్తలతో చేసిన వాగ్ధానములు మనకు గుర్తుకు రావడం జరుతుంది. అప్పుడే మనము " ఓ దేవుడా! ఇప్పుడు నీవు మా ఉనికి ద్వారా ఆ వాగ్ధానములను పూర్తి చేయుము" అని దు:ఆ చేయు అవకాశం కల్గుతుంది. ఇలాంటి విధానాలనే ఇస్లాం అనుమతించుతుంది. అంతేగాకుండ ఈ విధానాలే ఒక ఆధ్యాత్మికమైన విధానం అని కొనియాడుతుంది. అంతేగాకా ఇలాంటి శుబప్రధమైన ప్రదేశాల నుండి అధికంగా ప్రయోజనం పొందవలెనని కూడ ఇస్లాం హితోపదేశం చేస్తుంది. ఉదా॥ మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమాది వద్దకు ఎప్పుడు వెళ్ళిన కూడ మనము అల్లాహ్ తాలాతో " ఓ అల్లాహ్ తాలా ఈ మహాపురుషునితో నీవు చేసిన వాగ్ధానములు ఎన్నో ఉన్నాయి., వాటి ద్వారా నీవు ఇస్లాంకు పునర్జీవితాన్ని ప్రసాదించాలని నిర్ణయించుకున్నావు. అంతేగాకా వీరి నామమును ప్రపంచ నలుమూలలకు వ్యాపింప జేస్తానని వాగ్దానం చేసినావు. కావున నీవు ఆ వాగ్దానాలను పూర్తి చేయుము" అని దు:ఆ చేయవలెయును (సేకరణ: అల్ ఫజల్ 14 మార్చి 1944, పుట7, సంపుటి32, సంచిక61)

మనము కూడ అల్లాహ్ తాలా యెక్క ఆ వాగ్దానములలో భాగస్వాముల మవుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కర్తవ్యమును పూర్తి చేయుటలో మనం మనవంతు బాధ్యతలను నెరవేర్చుతు ఇస్లాం యెక్క స్వచ్ఛమైన రూపాన్ని, మరియు ఇస్లాం విజయాన్ని ప్రపంచానికి చాటిచెప్పే భాగ్యమును, అదృష్ఘమును అల్లాహ్ తాలా మనకు ప్రసాదించు గాకా! (ఆమీన్)

జుమా నమాజ్ తదుపరి మౌల్వి ముహమ్మద్ యూసుఫ్ దర్వేష్ ఖాదియాన్ గారి పరోక్ష పార్ధివ నమాజును చదువిస్తాను. 94 సం॥ వయస్సులో 22 జులై 2015 న పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నాఇలైహి రాజివూన్. వారి కుటుంభములో వీరు ఒక్కరే అహ్మదీయులు. వీరికి చాలా కాలం వరకు మదర్సా అహ్మదియ్యలో ఖుర్‌ఆన్, హాదీస్‌ను బోధించు అవకాశం లభించినది. చాలా సాధారణ, వినమ్రత, బాధ్యతతో సేవలు అందించే స్వచ్ఛమైన, గౌరవమైన వ్యక్తిత్వం గలవారు. వీరి జన్మస్థానం లాహోరు జిల్లా, చూనియా తాలుకాలోని మోకల్ ప్రాంతానికి చెందినవారు. నేడు ఆ ప్రాంతము ఖసూర్ జిల్లాలో గలదు. వీరు తమ బాల్య విద్యాభ్యాసం తమ స్వగ్రామంలోనే పూర్తి చేసిరి. తదుపరి 1939 సం॥లో లాహోరులోని ఒక అహెలే హదీస్ పాఠశాల నుండి హదీస్ యెక్క ప్రారంభపు గ్రంధములు అభ్యసించిరి. అచట ఒక అహ్మదియునితో పరిచయం ఏర్పడడం వలన వారికి అహ్మదియ్యత్‌ను గూర్చి తెలసినది. ఆ తదుపరి వాస్తవాన్ని తెలుసుకొనుటకు ఖాదియాన్‌కు అనేక సార్లు రావడం జరిగినది. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలను కూడ చదువే అవకాశం వారికి లభించినది. చివరికి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారి హస్తములపై బైఅత్ చేయు అదృష్ఠము వారికి అభించినది. ఆతదుపరి ధార్మిక విద్యనభ్యసించుటకు ఖాదియాన్ కు వచ్చి ఎప్రిల్ 1947లో మదర్సా అహ్మదియ్యలో ప్రవేశం పొందిరి. అభ్యాస సమయంలోనే దేశము విభజించ బడడం వలన, మరియు ఖాదియాన్ నుండి వలస వెళ్ళుసందర్భము ఎదురైనప్పటికి వీరుఖాదియాన్‌లోనే ఉండుటకు ప్రాధాన్యత నిచ్చి సాధారణ జీవితాన్నే అలవర్చుకొనిరి. 1949లో హజ్రత్ ముస్లిహ్ ఆదేశాల మెరకు మదర్సా అహ్మదీయలో గల ఉపధ్యాయుల కొరతను నివారించుటకు మదర్సా అహ్మదియ్య నుండి కొంత మంది విద్యార్ధులను పై విద్యనభ్యసించుటకు ఎంపిక చేయసాగిరి.ఆ క్రమములో వీరిని కూడ ఎంపిక చేయగా 4 సం ॥ ఉన్నత విద్యానభ్యసించిన పిదప 1955లో ఖాదియాన్‌లోని మదర్సా అహ్మదియ్యలో ఉపాధ్యానియుగా బాధ్యతలు చేపట్టిరి. 1958లో పంజాబ్ యూనివర్సిటి నుండి మౌల్విఫాజిల్ డిగ్రిలో ఉత్తీర్ణిత సాధించిరి. చాలా కాలం వరకు మదర్సా అహ్మదియ్యలో ఉపాధ్యాయునిగా సేవలు అందించిరి. ఆ తదుపరి సినియర్ షాహిద్ డిగ్రి సాదించిన కొంత కాలానికే ఉపాధ్యాయ వృత్తినుండి పదవి విరమణ పొందినను తమ సేవలను నిరంతరంగా కొనసాగించిరి. నమాజ్, రోజాలతో పాటు ఆచరణ నీయుడిగా, విద్యావేత్తగా, తమ శిష్యులతో ఒక తండ్రిగా నడుచుకొన్నారు. చాలా కాలం వరకు వీరు హదీసునే బోధించారు. వీరికి హదీసులను గూర్చిన అతి సూక్ష్మమైన అవగాహన ఉండేది. వీరి బోధన శైలి గల శక్తి వలన విద్యార్ధులందిరికి మొదటి సారికే పాఠాలు అర్ధమయ్యేవి.అహ్మదియ్య చరిత్రలోని 11 సంపుటంలో దర్వేషుల నామముల పట్టికలో వీరి నామము 153వదిగా వ్రాయబడినది. దర్వేష్ జీవితం చాలా కఠినమైన జీవితమైనను వీరు చాలా ఓర్పుతో, సహనంతో కృతజ్ఞతతో జీవనమును కొనసాగించిరి. వీరు వసియ్యత్ వ్యవస్థలో కూడ భాగస్వాములై యుండిరి. వీరు 3 కుమార్తెలను, ఒక కుమారిడితో పాటు మరొక మారు కుమారుడిని తమ జ్ఞాపకార్ధం విడిచి వెళ్ళిరి. వీరి ఒక కుమారుడు జమీల్ అహ్మద్ నాసిర్ అడ్వకేట్ గారు చట్టబద్ద కార్యకలపాల అధికారిగా, వసియ్యత్ శాఖలో ఆస్థుల అంచన అధికారిగా కూడ బాధ్యతలను నిర్వహించు చుండగా, మారు కుమారుడైన బదరోద్దిన్ మహతాబ్ గారు ఫజ్లే ఉమర్ ప్రెస్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా భాధ్యతలు చేపట్టుచున్నారు. వారి ఒక కూతురు ఆయిషా భేగం గారు డా॥ నసీర్ అహ్మద్ హాఫిజాబాది గారి శ్రిమతి, ప్రస్తుతం వీరు నుస్రత్ మహిళ కళాశాల ప్రిన్సిపల్‌గా భాధ్యతలు నిర్వహించు చున్నారు. అల్లాహ్ తాలా వీరి స్థాయిని పెంచును గాకా! వీరి సంతానానికి కూడ సత్కార్యములు ఆచరించు భాగ్యము కల్పించుగాకా!

( ఆమీన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz